RNI: APTEL/25/42169

మనసులోమాట

KANCHARLA నిజమే మా ఇజం.. అదే మా బర్త్‌లిజం.. సంచలన తెలుగు దిన పత్రిక

ఉత్తరాంధ్ర

శ్రీకాకుళం | విజయనగరం | విశాఖపట్నం

శుక్రవారం 17 - 04 - 2026 పేజీలు: 16 1

నేడు అనకాపల్లి నూకాంబిక అమ్మవారి

నెల పండుగ జాతర మహోత్సవం

- పురవీధులలో పెద్ద ఎత్తున ఐదు వేల మంది మహిళలతో ఘటాలు ఊరేగింపు
- నేల వేషాలు, కోలాటం, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రత్యేక రథం పై ఊరేగించిన అమ్మవారి ఉత్సవ విగ్రహం

అనకావల్లి ప్రతినిధి , ఏప్రిల్ 16 (మననులో మాట) : రాష్ట్ర పండుగ గా గుర్తింపు పొందిన అనకాపల్లి శ్రీ నూకాంబిక అమ్మవారి నెలపండుగ జాతర మహోత్సవాలు ఈనెల 17 న ఘనంగా జరగనున్నాయి. జాతర మహోత్సవాలు పురష్కరించుకొని గురువారం అనకాపల్లి పురవీధులలో ప్రత్యేక రథం పై అమ్మవారి ఉత్సవ విగ్రహం ఊరేగింపు జరిపారు. ఈ కార్యక్రమం లో పెద్ద ఎత్తున ఐదువేల మంది మహిళలు

ఘటాలు నెత్తినపట్టుకొని భక్తి బావం చాటు కున్నారు. అలాగే నేలవేషాలు, కోలాటం, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఊరేగింపు లో ప్రత్యేక అకర్షణగా నిలిచాయి. మాజీ మంత్రి, శాసనసభ్యులు కొణతాల రామ కృష్ణ ఆధ్వర్యంలో అమ్మవారి కొత్త అమా వాస్య, రాష్ట్ర జాతర మహోత్సవాలు ఘనం గా నిర్వహిస్తున్నారు.

విశాఖ పట్నం నుంచి హరి తేజలక్ష్మి కోలాట బృంద ప్రదర్శనలు భక్తులను విశేషం గా అకట్టుకున్నాయి. పురవీధు లలో ప్రారంభమైన ఊరేగింపు కార్యక్రమం తిరిగి అమ్మవారి ఆలయానికి చేరుకుంది. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ పీలా నాగశ్రీను (గొల్ల బాబు), ఆలయ సహా కమిష నర్ యాళ్ళ శ్రీధర్, రాష్ట్ర గవర్నర్ కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర, శ్రీ గౌరీ సేవా సంఘం పాలకవర్గ సభ్యులు, ఆలయ ధర్మకర్తలు సూరే సతీష్, దాడి రవికుమార్, పొలిమేర స్వాతి ఆనంద్, మారిశెట్టి శంకర్రావు, కాండ్రేగుల రాజారావు , మజ్జి జానకి శ్రీనివాసరావు, కొడుకుల శ్రీకాంత్, వడ్డాది మంగ, కోనేటి సూర్యలక్ష్మి పైడిరాజు, యర్రవరపు సంతోషి కుమారినాగేష్, కూటమి నాయకులు, అధిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

సమాన అవకాశాల దిశగా కీలక అడుగు

డిలిమిటేషన్ బిల్లుకు కూటమి ప్రభుత్వం స్వాగతం

జనాభా ప్రాతిపదిక కాదు..ప్రతి రాష్ట్రానికి 50% లోక్‌సభ స్థానాల పెంపు : ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు

గాజువాక , ఏప్రిల్ 16 (మనసు లో మాట) : పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన డిలిమిటేషన్ బిల్లు దేశవ్యాప్తంగా సమతుల్య ప్రతినిధిత్వాని కి దారితీసే చారిత్రాత్మక అడుగుగా నిలుస్తుందని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే శ్రీ పల్లా శ్రీనివాస రావు పేర్కొన్నారు. ఈ బిల్లు దక్షిణ రాష్ట్రాలకు నష్టం కలిగిస్తుందన్న ప్రచా రం వాస్తవాలకు విరుద్ధమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ...జనాభా ప్రాతిపదికగా కాకుం డా ప్రతి రాష్ట్రానికి సమానంగా సుమారు 50 శాతం లోక్‌సభ స్థానాల పెంపు జరగనుంది. దీంతో దక్షిణ రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందన్న అనుమానాలకు తావులేదు. కొందరు వ్యక్తం చేస్తున్న అభ్యంతరాలు అపోహలు మాత్రమే అని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను ఉదాహరణగా తీసుకుంటే, ప్రస్తుతం ఉన్న సుమారు 25 లోక్‌సభ స్థానాలు భవిష్యత్తులో దాదాపు రెండింతలు పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఇది అన్ని రాష్ట్రాలకు సమాన అవకాశాలు కల్పించే విధానమని వివరించారు. డిలిమిటేషన్ ప్రక్రియపై అనవసర భయాందోళనలు సృష్టించడం సరికాదని, బిల్లులోని నిబంధనలను పరిశీలిస్తే ప్రతి రాష్ట్రానికి సమాన ప్రాతిపదికన స్థానాల పెంపు స్పష్టంగా కనిపిస్తుందని పల్లా తెలిపారు. దేశవ్యాప్తంగా సమాన ప్రతినిధిత్వాన్ని బలోపేతం చేసే ఈ బిల్లును తీసుకువచ్చిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కృషిని పల్లా ప్రశంసించారు. అలాగే దేశ అభివృద్ధి, ప్రజాస్వామ్య బలోపేతానికి అవసరమైన సంస్కరణలను ధైర్యంగా అమలు చేస్తున్న నాయకత్వంగా మోదీ గారు నిలుస్తున్నారని కొనియాడారు. అదేవిధంగా, సమతుల్య అభివృద్ధి--సమాన అవకాశాల సాధనకు ఎల్లప్పుడూ కట్టుబడి పనిచేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి, జాతీయ దృక్పథం ఈ సందర్భంలో మరింత స్పష్టమవుతోందన్నారు.

19న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మహాసభ



దేవరాపల్లి , ఏప్రిల్ 16 (మనసులో మాట) : అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మహాసభలు ఈ నెల 19న దేవరాపల్లిలో జరగనున్నట్లు జిల్లా అధ్యక్షుడు ఎం. సత్యన్నారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి డి.వెంకన్న గురువారం తెలిపారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో జిల్లా ముఖ్య నాయకులు సమావేశంలో ఈ కార్యక్రమానికి సంబంధించి గోడ పత్రికను విడుదల చేశారు. 14వ జిల్లా మహాసభలు దేవరాపల్లి నిర్వహించడం జరుగుతుందని, తిండి, బట్ట, విద్యా, వైద్యం, పేద ప్రజల విముక్తి కోసం దేశంలో అనేక పోరాటాలు నిర్వహించడం జరుగుతుం దన్నారు. పోడు ఫారెస్ట్ భూములకు పట్టాలు ఇవ్వాలని, లింక్ రోడ్డు, మంచినీటి సౌకర్యం కల్పించాలని గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని, ఇలా పలురకాల సమస్యలపై మాట్లాడారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున ఉపాధి కూలీలు గిరిజన, దళిత, వృత్తుదారులు, రైతులు ఈ కార్యక్రమానికి హాజరుకావాలని వారికి సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కె. గోవిందరావు, కె. భవాని, గిరిజన సంఘం నాన్ షెడ్యూల్ ఏరియా జిల్లా కార్యదర్శిలు ఈ. నరసింహమూర్తి, బి.టి.దోర, తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ రంగ కార్మికుల సంక్షేమానికి కృషి

పార్వతీపురం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 16 : జిల్లాలోని భవన నిర్మాణ రంగ కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందని కలెక్టర్ డా ఎన్ ప్రభాకర రెడ్డి తెలిపారు. కార్మి కుల బీమా పథకంలో నమోదైన వారికి వివాహ కానుక పథకం కింద రూ.20 వేలు, ప్రసూతి ప్రయోజనంగా రూ.20 వేలు, సహజ మరణానికి రూ.60 వేలు, అంత్యక్రియలకు రూ.20 వేలు ఆర్థికసాయం అందజేస్తున్నట్లు చెప్పారు. 18-60 ఏళ్లలోపు వయసున్న కార్మికులు బీమా పథకానికి అర్హులన్నారు. వీరంతా నమీవ నహాయ కార్మిక శాఖాధికారి కార్యాలయంలో పేర్లు నమోదు చేయించు కోవచ్చన్నారు. ఈ సందర్భంగా కార్మిక సహాయ కమిషనర్ పి సువర్ణ జిల్లా కలెక్టర్ డా ఎన్ ప్రభాకర రెడ్డి ఆదేశాలననుసరించి గురువారం తన కార్యాలయంలో భవన నిర్మాణకార్మిక సంఘాల నాయకులతో నమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ 2026 మార్చి ఒకటో తేదీ నుంచి సంభవించిన సంఘటనలు, అర్హత గల ఘటనలపై క్లెయిమ్, దరఖాస్తులను సహాయ కార్మిక శాఖ అధికారులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో భవన నిర్మాణ కార్మిక సంఘ నాయకులు రెడ్డి వెంకటరమణమూర్తి, తాడ్డి శ్రీనివాసరావు, బెవర శేషగిరిరావు, ఏ. వెంకటరమణ, రెడ్డి జగదీష్ కుమార్, ఏ. దుర్గారావు, బి. సూరిబాబు, ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

పురాతన బడిని కాపాడుకుందాం

ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి : కూడ రాధాకృష్ణ, విద్యార్థుల తల్లిదండ్రులు

పాడేరు టౌన్ , ఏప్రిల్ 16 (మనసులో మాట) : అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు పురాతన బడిని కాపాడుకుందాం అని,ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడా రాధాకృష్ణ మరియు తల్లితండ్రులు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ: పాడేరు ప్రభుత్వ పాఠశాల 1905 సంవత్సరంలో పాఠశాల స్థాపించారని,అక్కడ చదువుకున్న వాళ్ళందరూ ఐఏఎస్, ఐపీఎస్ టీచర్లు అనేక రంగాల్లో ఉన్నారని అన్నారు .అయితే ప్రస్తుతం ఆ పాఠశాలలో 360 మంది విద్యార్థిని, విద్యార్థులు విద్యాభ్యసిస్తున్నారు. అందులో బాలికలు 200 మంది బాలురు 160 మంది ఉన్నారు.గతంలో పాడేరు ప్రభుత్వ పాఠశాల స్థలంలో ఆరు తరగతి గదుల సంబంధించి భవనం, విశాలమైన గ్రౌండ్ మరియు 24 టాయిలెట్స్ రూమ్స్, ఐదు మరుగుదొడ్లు ప్రభుత్వ పాఠశాలకు సంబంధించినవి ఉ ండేదని అన్నారు. ఆ భవనం, టాయిలెట్స్ కూల్చివేసి, బీసీ హాస్టల్ అని కొత్త భవనం నిర్మాణం చేశారని అన్నారు.ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు క్లాస్ రూమ్ లు లో సరిపోకపోవడంతో బీసీ హాస్టల్ భవనంలో ప్రస్తుతం తరగతి గదులు నిర్వహిస్తున్నారు.ఇప్పుడు టైపు 4 కేజీబీవీ హాస్టల్ వారికి కేటాయిస్తున్నాం మీరు ఇప్పుడు ఖాళీ చేయాలని అధికారులు ఒత్తిడి తీసుకువచ్చి నోటీసులు అతికించారు.టైపు 4 కేజీబీవీ హాస్టల్ కేటాయించడం హాస్టల్ కి కేటాయించడం మేం వ్యతిరేకం కాదు, కానీ 360 మంది విద్యార్థులకు తరగతి గదులు, టాయిలెట్స్ లేదు,

గతంలో నాడు నేడు సంబంధించిన గ్రౌండ్స్ స్కూల్లో రాలేదు దానివల్ల విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు .అలాంటప్పుడు ప్రస్తుతం చదువు కొనసాగుతున్న భవనంలో రూములు ఖాళీ చేయమని ఒత్తిడి తేవడం గిరిజన విద్యార్థులు విద్యకు దూరమవుతారని, అదేవిధంగా జూనియర్ కాలేజ్ బాలురు హాస్టల్ విద్యార్థుల భవనం, మరియు కాలేజ్ భవనాలు పది అడుగులు పక్కనే ఉన్నప్పటికీ టైపు 4 హాస్టల్ అక్కడ ఎలా పెడ తారని , వారు ప్రశ్నించారు. విద్యార్థులకు పూర్తిస్థాయిలో తరగతి గదులు, కిచెన్, టాయిలెట్స్ కొత్తగా నిర్మాణం చేసి ఇచ్చిన తర్వాతనే

బీసీ హాస్టల్ భవనం కాళీ చేయాలని, లేనిపక్షంలో విద్యార్థుల తల్లిదండ్రులతో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చ రించారు.అదేవిధంగా పాడేరు ప్రభు త్వ పాఠశాలలో పూర్వం చదివిన మేధావులు పెద్దలు, పూర్వ పాఠశాల కాపాడేందుకు ముందు రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కార్తీక్, సింహాద్రి, పేరెంట్స్ కమిటీ నాయకులు వి కోటేశ్వరరావు, విద్యార్థిని తల్లిదండ్రులు పాంగి స్వాతి, ఎం మాధవి, లకే సుబ్బలక్ష్మి, షేక్ హుస్సేన్, పి గంగాభవాని ఎల్ రత్నకుమారి, మాతే చిలకమ్మా చీకటి సన్యాసమ్మ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కార్యకర్తల సమస్యలు పరిష్కరింపడమే టిడిపి ధ్యేయం

- పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండార అప్పలనాయుడు
- పలు గ్రామాలలో కార్యకర్తే అధినేత కార్యక్రమాలు

దేవరాపల్లి , ఏప్రిల్ 16 (మనసులో మాట) : ఏళ్ల తరబడి పరిష్కారం కానీ నమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించడమే ధ్యేయంగా తెలుగుదేశం పార్టీ కార్యకర్తల కోసం పనిచేస్తుందని పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండారు అప్పలనాయుడు అన్నారు. మండలంలోని తిమిరాం, వాకపల్లి వెంకటరాజపురం గ్రామాలలో గురువారం కార్యకర్తే అధినేత అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా గ్రామాలలో గ్రామ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని కార్యకర్తల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమైన సమస్యలను తక్షణమే పరిష్కరించడానికి సంబంధిత అధికారులతో మాట్లాడి వాటిని పరిష్కరించేందుకు కృషి చేశారు. పలు గ్రామాలలో కార్యకర్తల మధ్య ఉన్న చిన్న చిన్న విభేదాలను పరిష్కరించి రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో చురుకుగా పాల్గొని పార్టీ అభ్యర్థులను గెలిపించుకునేందుకు ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి ఆధ్వర్యంలో మరో కార్యక్రమాన్ని రూపొందిస్తున్నామని కార్యకర్తలకు తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని తహసీల్దార్, ఎస్ ఐ, ఎంపీడీఓ తదితర అధికారుల

పరిధిలో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు కార్యకర్తలతో కలిసి అధికారులతో మాట్లాడారు.

సాధ్యసాధ్యాలను దృష్టిలో ఉంచుకొని కార్యకర్తలు చేసిన ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, మండల పార్టీ అధ్యక్షులు పెద్దాడ వెంకటరమణ, మండల మాజీ అధ్యక్షులు చిటిమిరెడ్డి సూర్యనారాయణ, బండారు రామారావు, మాజీ ప్రధాన కార్యదర్శి శరభాన సూర్యనారాయణ, కొమర బాబురావు, చామంతులు బాలు, ఎరకన్న దొర, చల్లా నానాజీ, ఆవుగడ్డ కోటిపల్లి నాయుడు, కర్రి నాయుడు, వనం వెంకటేష్, గోగాడ వెంకట్రావు, పెంటకోట అప్పలనాయుడు, పెనగంటి సింహాచలం నాయుడు, దొగ్గ రమేష్, ఈశ్వరరావు, సాంబమూర్తి, కిల్లి గోవింద తదితరులు పాల్గొన్నారు.

ప్రజలందరూ స్వీయగణన నమోదులో భాగస్వాములు కావాలని పిలుపు : కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి

పార్వతీపురం , (మననులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 16 : జనగణన – 2027 ప్రక్రియలో భాగంగా జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి గురువారం తన గృహ సమాచారాన్ని స్వయంగా ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసి అందరికీ ఆదర్శంగా నిలిచారు. జిల్లా ప్రథమ పౌరుడిగా కలెక్టర్ స్వయంగా వివరాలు నమోదు చేయడం ద్వారా డిజిటల్ గణన ప్రాధాన్యతను చాటిచెప్పారు. అధికారులకు, ప్రజలకు ఈ ప్రక్రియపై అవగాహన కల్పించడంతో పాటు, అందరిలో స్ఫూర్తిని నింపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుటుంబ గణన ప్రక్రియలో భాగంగా, ప్రజలు తమ వివరాలను స్వయంగా నమోదు చేసుకునే సెల్ఫ్ ఎన్యుమరేషన్ విధానం గురువారం నుంచి అందుబాటులోకి వచ్చిందన్నారు. ఈ విధానం ఈ నెల 30వ తేదీ వరకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. మారుతున్న సాంకేతిక తకు అనుగుణంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'సెల్ఫ్ ఇన్యుమరేషన్' విధానం అత్యంత పారదర్శకమైనదని పేర్కొన్నారు. ప్రజలు తమ సొంత మొబైల్ ఫోన్లు ద్వారా తమ కుటుంబ వివరాలను ఖచ్చితత్వంతో నమోదు చేసుకోవచ్చని తెలి పారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వం కేటాయించిన పోర్టల్ లేదా యాప్ ద్వారా స్వయం గణన పూర్తి చేయాలని, ఇది ప్రభుత్వా నికి నరైన గణాంకాలు అంది ంచడంలో తోడ్పడు తుందని ఆయన కోరారు. గణన సిబ్బంది ఇంటికి వచ్చినప్పుడు సమయం వృధా కాకుండా, ముందుగానే ఈ ప్రక్రియ పూర్తి చేయడం వల్ల పని సులభతరం అవుతు ందని వివరించారు. జిల్లా వ్యాప్తంగా సెల్ఫ్ ఇన్యుమ రేషన్ పై విస్తృత ప్రచారం కల్పిం చాలని, ఎక్కడా సాంకేతిక ఇబ్బందులు కలగకుండా చూ డాలని అధికారులను ఆదేశిం చారు. ఈ కార్యక్రమం లో జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత, గణాంక శాఖ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

చెరువుల మరమ్మతులకు చర్యలు

కోటవురట్ల , ఏప్రిల్ 16 (మననులో మాట) : సాగునీటి చెరువులు, పంట కాలువల మరమ్మతులకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు కోటవురట్ల ఎంపీడీవో చంద్రశేఖర్ తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం సాగునీటి సంఘాల అధ్యక్షులతో సమావేశం నిర్వహించారు. మండలంలో చెరువులు, పంట కాలువల మరమ్మతులు చేపట్టాలని పలువురు సాగునీటి సంఘాల అధ్యక్షులు విజ్ఞప్తి చేశారు. లింగాపురం పెద చెరువుకు గేట్లు ఏర్పాటు చేయాలని సాగునీటి సంఘాల ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. అలాగే బీకే పల్లెలో గల మూడు చెరువుల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతిపా దనలు సిద్ధం చేసి అధికారులకు పంపిస్తామని ఇరిగేషన్ ఏఈ రాజేష్ రాజేష్ తెలిపారు. కోటవురట్ల, పాయకరావుపేట మండలాల్లో ఇరిగేషన్ చానల్స్, చెరువులు మర మత్తులకు రూ. 2.50 కోట్లతో ప్రతిపాదనలు వంపించినట్లు తెలిపారు. ఉపాధి హామీ పథకం ఏపీఓ నాగరాజు పాల్గొన్నారు

బొర్రా గుహల అభివృద్ధి పనులను గడువు లోపు పూర్తి చేయాలి : జిల్లా జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీపూజ

పాడేరు /అనంతగిరి , ఏప్రిల్ 16 (మననులో మాట) : బొర్రా గుహల అభివృద్ధి కోసం 'స్వదేశీ దర్శిని 2.0' పథకం కింద మంజూరైన 29 కోట్ల 87 లక్షల రూపాయల నిధులతో చేపట్టే పనులను అత్యంత త్వరతగతిన, నిర్దేశిత గడువులోపు పూర్తి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీపూజ అధికారులకు ఆదేశించారు. గురువారం ఉదయం అనంతగిరి మండలం, బుర్ర పంచాయతీలోని బొర్రా గుహల అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సమీక్షించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ పనుల పురోగతిపై ఆరాతీసి అందుకు సంబంధించిన కీలక ఆదేశాలు జారీ చేశారు.?నిధుల వినియోగం ఉ సిస్టమెటిక్ పనులు రూ. 29.87 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులన్నీ పక్కా ప్రణాళికతో, సిస్టమెటిగ్గా జరగాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా అందుకు సంబంధించిన పనులపై అటవీ శాఖ అనుమతులు తీసుకుంటూ, నిర్మాణ పనులు గడువులోపు పూర్తి కావాలని స్పష్టం చేశారు. జిప్ లైన్ ప్రాజెక్ట్ పునరుద్ధరణ పనులపై గ్రామస్తులు, అధికారులు, ప్రజల సమన్వయంతో పనులను ముందుకు తీసుకెళ్లాలని తెలియజేశారు. జిప్ లైన్ ప్రాజెక్ట్ మంజూరైన నేపథ్యంలో, ఆ ప్రాంతంలో ప్రస్తుతం ఎన్ని షాపులు ఉన్నాయనే పూర్తి వివరాలను సేకరించాలని అనంతగిరి రెవెన్యూ, ఎంపీడీవో, పంచాయతీ సెక్రెటరీ అధికారులను ఆదేశించారు. బొర్రా గుహల ద్వారా వచ్చే రెవెన్యూ ఆదాయంలో 20% నిధులను స్థానిక గ్రామ పంచాయతీకి కేటాయించాలని, ఏపీటీడీసీ అధికారులకు దిశానిర్దేశం చేశారు. దీనివల్ల స్థానిక గ్రామపంచాయతీ అభివృద్ధికి అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

ఏప్రిల్ 19న బీచ్ రోడ్డులో సమరసతా 3K మారదాన్ రన్

గోడ పత్రికను ఆవిష్కరించిన రాష్ట్ర మీడియా పేనలిస్ట్ డా.కేఎన్ఆర్

గాజువాక , ఏప్రిల్ 16 (మననులో మాట) : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకుని రాష్ట్ర ఎస్ సి మోర్చా అధ్యక్షులు పనతాల సురేష్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 19 ఆదివారం ఉదయం 6 గంట లకు విశాఖ బీచ్ రోడ్డులో సమర సతా 3ఖ మారదాన్ రన్ జరగ నుంద ని తెలిపారు. గోడ పత్రికను జిల్లాఎస్ సి మోర్చా అధ్యక్షులు ముల కలపల్లి ప్రకాష్ ,రాష్ట్ర ఉపాధ్య క్షురాలు కట్టా పద్మ ఆధ్వర్యంలో బిజేపి రాష్ట్ర మీడియా పేనలిస్ట్ డా కరణంరెడ్డి నరసింగరావు (కేఎన్ఆర్) చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజేపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ సూచనల మేరకు రాజ్యాంగ నిర్మాత భారత రత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తు న్నట్లు తెలిపారు.

అందులో భాగం గా విశాఖ జిల్లాలో బీచ్ రోడ్డులో కాళీమాత గుడి నుండి అంబేద్కర్ విగ్రహం వరకు 3ఖ రన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్య అతిధిగా రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ పాల్గొని పోటీల్లో గెలుపొందిన వారికి లక్ష రూపాయల విలువ చేసే బహుమ తులను ఆయన చేతుల మీదగా అందజేస్తామని తెలిపారు. రన్ లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ సర్టిఫికెట్ ,టీ షర్ట్ అందజేస్తామని చెప్పారు. అందరూ పాల్గొని సమానత్వాన్ని చాటిచెప్పాలని విజ్ఞప్తి చేసారు. కార్యక్రమంలో నాయకులు వీరభద్రుడు,సింగంపల్లి .శ్రీనివాసరావు, మేఘన,మధు,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పోషన్ పక్వాడ్ కార్యక్రమం పట్ల విద్యార్థులు తల్లిదండ్రులు అవగాహన పెంపొందించుకోవాలి

ఐసిడిఎస్ సూపర్వైజర్ కన్నూరి అన్నపూర్ణ

మునగపాక, , ఏప్రిల్ 16 (మననులో మాట) : మండలంలోని అన్ని అంగనవాడి సెంటర్లోని ఎనిమిదవ పోషణ పక్వాడ 20 26 ఏప్రిల్ 9 నుంచి 23వ తేదీ వరకు ప్రతి గ్రామంలోనూ నిర్వహించడం జరుగుతుంది. రెండు సంవత్సరాల్లోపు వయసులోనే మెదడు అభివృద్ధి 80 శాతం వరకు జరుగుతుంది. కాబట్టి పిల్లల ఎదుగుదలకు ఆరోగ్యకరమైనటువంటి ఇంట్లో తయారు చేసినటువంటి ఆహార పదార్థాలను మాత్రమే ఇవ్వాలి బయట దొరికేటువంటి ప్యాకెట్ ఫుడ్స్ గాని జంక్ ఫుడ్స్ గాని పిల్లలకి తినిపించ కూడదు. దీనివలన రోగ నిరోధక శక్తి తగ్గుతుంది జ్ఞాపకశక్తి మేధావికాసం దెబ్బతింటాయి. ప్యాక్ చేసినటువంటి జంక్ ఫుడ్ తినడం వలన పిల్లలకి జీర్ణ క్రియ సమస్యలు మలబద్ధకము వస్తాయి. పోషకాహార లోపం ఏర్పడుతుంది వండ్లు కూరగాయలు మాత్రమే పిల్లలకి ఎక్కువగా అలవాటు చేయాలి ఇంట్లో తయారు చేసినటువంటి చిరుధాన్యాలతో తయారు చేసినటువంటి ఆహార పదార్థాలను ఇవ్వాలి. పిల్లలకు ఫోను వాడకు అనేది పిల్లల్లో తగ్గించాలి. పిల్లలు పోనీ ఎక్కువగా చూడకూడదు టీవీలు ఎక్కువగా చూడకూడదు అంటే పిల్లలతో ఇంట్లో ఉండేటి పెద్దవాళ్లు ఎవరైతే ఉంటారో వాళ్లు ఎక్కువగా పిల్లలతో గడపాలి. పిల్లలకు కథలు చెప్పడం మాట్లాడించడం వంటి కార్యక్రమాలు చేయించ డం వల్ల పిల్లల అభివృద్ధి అనేది చెందుతుంది. ఫోన్ కలవాటు పడటం వల్ల చుట్టూ ఉన్నటువంటి వాతా వరణం చుట్టూ ఉన్నటువంటి ప్రదేశాలను గాని పిల్లలు చూడలేరు. పూర్ణకు మాత్రం అలవాటు పడిపోవడం వల్ల రక్త సమస్యలు కూడా వస్తున్నాయి కాబట్టి పిల్లల్ని పోలిక దూరంగా ఉంచాలి. పిల్లలతోపాటు పెద్దవాళ్లు కూడా దూరంగా ఉన్నట్లయితే పిల్లలు కూడా దూరంగా ఉంటారు అని సదస్సులో వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సెంటర్ టీచర్ పెంటకోట హేమలత పాల్గొన్నారు

హెలిప్యాడ్, రహదారి పనులపై గందరగోళం..గ్రామస్తుల ఆందోళనకు ఫుల్ స్టాప్

రాంబిల్లి , ఏప్రిల్ 16 (మననులో మాట) : రాంబిల్లి మండలం జిరాయితి చింతువా, మన్యం చింతువా గ్రామాల పరిధిలో ప్రతిష్టాత్మక పారిశ్రామిక ప్రాజెక్టుల ఏర్పాటుకు వేగం పెరిగింది. సుమారు 300 ఎకరాల్లో గూగుల్ డేటా సెంటర్, రెన్యూ సోలార్ పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం భూములు కేటాయించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 23న ఈ ప్రాంతాన్ని సందర్శించనున్న నేపథ్యంలో అధికారులు అభివృద్ధి పనులను అత్యవసరంగా చేపట్టారు. ముఖ్యమంత్రి పర్యటనకు అనుగుణంగా హెలిప్యాడ్ నిర్మాణం, రహదారి అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో గ్రావెల్ తరలిస్తున్న లారీలు పనులు జరుగుతున్న ప్రదేశం వైపు కాకుండా ఇతర ప్రాంతానికి వెళ్తున్నాయనే అనుమానంతో గ్రామస్తులు లారీలను అడ్డుకోవడంతో కొంతసేపు ఉద్రిక్తత నెలకొంది. దీంతో పనులు తాత్కాలికంగా నిలిచిపోయాయి. సమాచారం అందుకున్న పోలీసులు, రెవెన్యూ అధికారులు, ఆర్ అండ్ బి విభాగం సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని పరిస్థితిని చక్కదిద్దారు. గ్రామస్తులతో చర్చించి పనులపై పూర్తి వివరాలు వెల్లడించారు.

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస రావు కి స్వాగతం పలికిన 75 వ వార్డు టీడీపీ శ్రేణులు

గాజువాక , ఏప్రిల్ 16 (మననులో మాట) : ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర టీడీపీ అధ్యక్షులుగా రెండవ సారి నియమించబడి మొదటి సారి విశాఖ విచ్చేసిన గాజువాక నియోజక వర్గ శాసన సభ్యులు శ్రీ పల్లా శ్రీనివాస రావు కితెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు,విశాఖ పార్లమెంటరీ నియోజక వర్గ టీడీపీ ఉపాధ్యక్షులు పులి వెంకట రమణారెడ్డి ఆధ్వర్యములో 75 వ వార్డు టీడీపీ శ్రేణులు ర్యాలీ గా వెళ్లి విశాఖ విమానాశ్రయంలో ఘనముగా స్వాగతం పలికారు . ఈ నందర్భములో దుశ్శాలువతో ఆయనను సత్కరించినపులి వెంకట రమణా రెడ్డి మాట్లాడుతూ పల్లా శ్రీనివాస రావు పనితీరుకు తెలుగుదేశం పార్టీ నాయకత్వం ఇచ్చిన అరుదైన గౌరవం ఇది అని అన్నారు ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు పెద్దాడ సోము నాయుడు, కడవల రమణ,కాకినాడ అప్పల రాజు, బస అప్పల రెడ్డి,దొమ్మేటి సోము నాయుడు, మొల్లి అప్పారావు,కాకినాడ రాజు భాయ్ తదితరులు పాల్గొన్నారు

పోషణ పక్వాడా కార్యక్రమం

విజయనగరం , (మననులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 16 : ఎనిమిదవ పోషణ పక్వాడా కార్యక్రమంలో భాగంగా గురువారం అంగన్వాడీ సెంటర్ 5 , గాజులరేగ లో మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ సాధికారిత అధికారిని కె వి బాలమని ఈ కార్యక్రమం ద్వారా గర్భిణీ స్త్రీలు, బాలింతలు మరియు చిన్నారుల ఆరోగ్యం, పోషకాహారం పై అవగాహన పెంపొందించడమే లక్ష్యమని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గ్రామస్థాయిలో వివిధ అవగాహన కార్యక్రమాలు, పోషకాహారంపై ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ అధికారి బాలామణి , రేఖ వాణి , ప్రజా ప్రతి నిధులు కె రాధ మణి, పి.ఆది లక్ష్మి, సూర్యకుమారి , సూపర్వై జర్, వన్ స్టాప్ సెంటర్ , సెంటర్ అడ్మినిస్ట్రేటర్ కౌన్సిలర్, అంగన్వాడీ టీచర్స్, మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

టిడిపి జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ నియామకంపై హర్షం

పలాస , ఏప్రిల్ 16 (మననులో మాట) : తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నారా లోకేష్ బాధ్యతలు స్వీకరించిన శుభసందర్భాన్ని పురస్కరించుకుని, పలాస మండల టీడీపీ నాయకులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. లోకేష్ నాయకత్వం పార్టీకి మరింత ఊపునిస్తుందని ఆకాంక్షిస్తూ, మండల కేంద్రంలో నాయకులంతా కలిసి భారీ కేక్‌ను కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పార్టీ రాష్ట్ర కమిటీలో ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాకు సముచిత స్థానం కల్పించడం పట్ల పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు. పలాస ఎమ్మెల్యే గౌతు శిరీషను పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించడం పట్ల నియోజకవర్గ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి.

అనకాపల్లి--అచ్యుతాపురం రోడ్డు నిర్వాసితులకు

టిడిఆర్ బాండ్లు కాదు,నగదు పరిహారమే చెల్లించాలి : బొడ్డేడ ప్రసాద్

మునగపాక , ఏప్రిల్ 16 (మననులో మాట) : అనకాపల్లి జిల్లా యల మంచిలి నియోజకవర్గం మునగపాక మండలం వైఎస్ఆర్సిపి మునగపాక పార్టీ కార్యాలయంలో రోడ్డు నిర్వాసితుల అనకాపల్లి నుంచి అచ్యుతాపురం వరకు రోడ్డు విస్తరణలో భాగంగా భూములు కోల్పోతున్న నిర్వాసిత రైతులకు హైకోర్టు ఇచ్చిన తీర్పు ఊరటనిచ్చిందని వైఎస్సార్సీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్ తెలిపారు. వైసీపీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ప్రసాద్ మాట్లాడుతూ రైతులకు టిడిఆర్ (టిడిఆర్) బాండ్లరూపంలో కాకుండా,2013 భూ సేకరణ చట్టం ప్రకారం నగదు రూపంలోనే నష్టపరిహారం చెల్లించాలి అని హైకోర్టు స్పష్టంగా ఆదేశించిందని చెప్పారు. అనకాపల్లిఅచ్యుతాపురం రోడ్డు పరిధిలో సుమారు 2000 ఎకరాల వంట భూములు ప్రభావితమవుతున్నాయని, ముఖ్యంగా మునగపాక, గంగాదేవిపేట ,ఒంపోలు గ్రామాలకు చెందిన రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.గంగాదేవిపేట జంక్షన్ నుంచి మునగపాక జంక్షన్ వరకు రోడ్డుకి ఇరువైపులా ఉన్న వ్యవసాయ భూములు వరద ముప్పుకు గురయ్యే పరిస్థితి నెలకొంటోందని ఆందోళన వ్యక్తం చేశారు.ఇప్పటివరకు వర్షాకాలంలో పంటలను రక్షించుకునేందుకు రైతులు స్వచ్ఛందంగా సొలోపు కాలువల ను మరమ్మతు చేసుకుని,ఆ నీటిని మునగపాక కృష్ణంరాజు కాలువకు చేరేలా చూసుకుంటున్నారని చెప్పారు.అయితే భూ సేకరణ ప్రక్రియ పూర్తికాకుండానే,ఎటువంటి నష్టపరిహారం చెల్లించకుండా రోడ్డుకు ఇరువైపులా కాంక్రీట్ గోడల నిర్మాణం చేపడుతున్నారని విమర్శించారు.ఈ కాంక్రీట్ గోడలు నిర్మించబడితే,రాబోయే రోజుల్లో వరదలు సంభవించినప్పుడు పంట పొలాల్లో నీరు నిలిచిపోవడంతో రైతులు తీవ్ర నష్టాలను ఎదుర్కొనే ప్రమాదం ఉందని హెచ్చరించారు.అందువల్ల వెంటనే ఆ నిర్మాణాలను నిలిపివేసి, ముందుగా రైతులకు చట్టప్రకారం నగదు పరిహారం చెల్లించి,భూ సేకరణ ప్రక్రియను పూర్తి చేయాలని బొడ్డేడ ప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు..రైతుల హక్కుల కోసం వైఎస్సార్సీపీ ఎప్పుడూ పోరాడుతుందని,బాధితులకు పూర్తిస్థాయి న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. రైతుల మీద దౌర్జన్యం చేసి ఇరిగేషన్ కాలువలు మూసేసి రోడ్డు నిర్మాణం చేపట్టడం ఎంతవరకు న్యాయమని ప్రసాద్,ప్రశ్నించారు. రైతులకు తీరని అన్యాయం జరుగుతున్న విషయం జిల్లా కలెక్టర్, ఆర్డీవో, ఎలమంచిలి శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్, అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్, స్థానిక ఎమ్మార్వో దృష్టికి తీసుకెళ్లిన వారు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం దురదృష్టకరమైన బొడ్డేడ ప్రసాద్ ఆవేదనవ్యక్తం చేశారు. ప్రభుత్వం మీద నమ్మకం లేక రైతాంగం కోర్టును ఆశ్రయిస్తున్నారని కనీసం కోర్టు తీర్పునైనా గౌరవించి పనులు నిలుపుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రోడ్డు ఏర్పాటు చేయాలని ఈ ప్రాంత అభివృద్ధి చెందాలని రైతాంగం అంతా ఎంతో ఆత్రుతతో ఎదురుచూస్తున్నారని కానీ వారికి అన్యాయం జరిగితే మాత్రం వైఎస్ఆర్సిపి పార్టీ రైతులు కండగా ఉండి ఆందోళన తీవ్రతరం చేస్తామని ప్రసాద్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మునగపాక మండలం జడ్పిటిసి సభ్యులు పెంటకోట సోమ సత్యనారాయణ,మునగపాక మండలం పార్టీ అధ్యక్షులు ఆడారి గణపతి అచ్చియ్య నాయుడు, సర్పంచులు బొడ్డేడ శ్రీనివాసరావు, తిమ్మరాజుపేట ఉప సర్పంచ్ కాండ్రేగుల జగన్, వైసీపీ నేతలు బొద్దప్పు శ్రీరామ్ మూర్తి, బొడ్డేడ బుజ్జి, కోనపల్లి రామ్మోహన్రావు, ఎంపీటీసీ సభ్యులు మొల్లేటి కృష్ణవేణి వైసీపీ మండల అధికార ప్రతినిధి ఆడారి కాశిబాబు, నారాయణరావు,మూల సంఘం అధ్యక్షులు, మాజీ సర్పంచ్లు, ఎంపీటీసీలు, సీనియర్ నాయకులు, రోడ్డు నిర్వాసితులకు బాధిత, రైతుల తదితరులు పాల్గొన్నారు.

ఏపీ ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్

రాష్ట్ర ఉపాధ్యక్షులు గా డాక్టర్ డి.చంద్రశేఖర్ ఏకగ్రీవ ఎన్నిక

చంద్రశేఖర్ ఎన్నిక పట్ల పలువురి హర్షాతిరేఖాలు

అనకాపల్లి ప్రతినిధి , ఏప్రిల్ 16 (మననులో మాట) : అనకాపల్లి ప్రశాంతి నికేతన్ ఎం. వి. వి ఎస్ మూర్తి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ డైరెక్టర్, కన్స్యూమర్ రైట్స్ కౌన్సిల్ జాతీయ కార్యదర్శి డాక్టర్ దొడ్డి చంద్రశేఖర్ ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యాక్షులు గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. విశాఖ లోని అసోసియేషన్ కార్యాలయ ప్రాంగణంలో ఏపీ ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ ఎన్నికలు జరిగాయి. అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గా నెల్లూరి కి చెందిన అన్వార్ భాషా, ప్రధాన కార్యదర్శి గా విశాఖ ప్రకాశం విద్యాసంస్థల అదినేత బి. వి మురళీ మనోహర్ తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికవడ జరిగింది. కాగా డాక్టర్ దొడ్డి చంద్రశేఖర్ ఎన్నిక పట్ల సర్వత్రా హర్షాతిరేఖాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే తన పై ఎంతో నమ్మకం తో ఈ భాధ్యతను అప్పజెప్పినందుకు అసోసియేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర విద్యావ్యవస్థ లో ప్రైవేట్ విద్యాసంస్థలు ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నాయన్నారు. తాము విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే మాత్రమే కాకుండా వారి భవిష్యత్తును నిర్మించే బాధ్యత కూడా తీసుకుంటున్నామన్నారు.అయితే ప్రస్తుతం ప్రైవేట్ స్కూల్ ఎదుర్కొంటున్న కొన్ని ముఖ్యమైన సమస్యలను అసోసియేషన్ తరపున తెలియజేయడం జరుగుతుందని చంద్రశేఖర్ అన్నారు. ప్రధానంగా విద్యార్థుల హితం కోసం పని చేస్తూ, నాణ్యమైన విద్యను అందించేందుకు కట్టుబడి ఉంటున్నామన్నారు. ప్రభుత్వం తో సహకరించి విద్యారంగా అభివృద్ధికి కృషి చేస్తామని డాక్టర్ చంద్రశేఖర్ పేర్కొన్నారు. కాగా అనకాపల్లి ప్రశాంతి నీకేతన్ ఎం. వి. వి.ఎస్ మూర్తి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ డైరెక్టర్ గా, కన్స్యూమర్ రైట్స్ కౌన్సిల్ నేషనల్ సెక్రటరీగా, ఎం ఏంటి కరప్షన్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా నేషనల్ చీఫ్ డైరెక్టర్ గా సమర్ధవంతంగా భాధ్యతలు నిర్వహిస్తున్న చంద్రశేఖర్ ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ఉపాధ్యాక్షులుగా ఎన్నికవడం తో పలువురు అభినందనలు వ్యక్తం చేస్తున్నారు.

పెదబయలు లో ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత

పెదబయలు , ఏప్రిల్ 16 (మనసులో మాట) : పెదబయలు మండలంలో స్థానిక ఏపీ గురుకుల రెసిడెన్షియల్ కళాశాలలో ఈ ఏడాది ఇంటర్ ఫలితాల్లో 96 శాతం ఉత్తీర్ణత సాధించారని పాఠశాల ప్రిన్సిపాల్ పి .కేశవ రావు తెలిపారు. కళాశాలలో ఇంటర్ ఫస్టియర్ 186 మంది పరీక్షలు రాయగా 163 మంది పాసై 88 శాతం ఉత్తీర్ణత సాధించారని ఆయన తెలిపారు. సెకండియర్ పరీక్షలు 167 మంది రాయగా 161 మంది పాసై 96 శాతం ఉత్తీర్ణత సాధించారని తెలి పారు. ఫస్టియర్ సీఈసీ చదువుతున్న పూజారి సాయి కుమార్ 449/500 మార్కులు, బైపీసీకి చెందిన బోయిన రవివర్మ 409, పాడి ఆషీష్ పాల్ 400 మార్కులు సాధించా రన్నారు. సెకండియర్ ఎంపీసీలో జెట్టి అప్పల స్వామి 937, బైపీసీలో పలాసి రఘునాథ్ 913 మార్కులు సాధిం చినట్టు ప్రిన్సిపాల్ తెలిపారు. పెదబయలు కస్తూర్బా విద్యాలయం ఇంటర్ ఫస్టియర్లో 40 మందికి 36 మంది పాసై 90 శాతం ఉత్తీర్ణత సాధిం చారన్నారు. ఫస్ట్ ఇంటర్ బైపీసీలో పాంగి ధనలక్ష్మి 439, సెకండియర్లో 40 మందికి 39 మంది పాసై 98 శాతం ఉత్తీర్ణత సాధి ంచారు. ఎస్.హోన్సికప్రియకు 938 మార్కులు లభించాయి. పెదబయలు జిల్లా పరిషత్ ప్రభుత్వ కళాశాల ఫస్ట్ ఇంటర్లో 15 మందికి 4 గురు మాత్రమే పాసయ్యారు. సెకండ్ ఇంటర్లో 44 మందికిగాను 33 మంది పాస్ అయ్యి 75 శాతం ఉత్తీ ర్ణత సాధించినట్టు ఆయా కళాశాలల హెచ్ఎం ఎస్. శేషగిరి రావు, ఎస్ఓ.సుజాత లు తెలిపారు.

సీబీఎస్ఈ 10వ తరగతి ఫలితాల్లో దావిన్సీ స్కూల్ అద్భుత ప్రతిభ

మునగపాక , ఏప్రిల్ 16 (మనసులో మా ట) : మండలంలోని తిమ్మరాజుపేట లోగల డా విన్సి ఇంటర్నేషనల్ స్కూల్ 2025 – 26 విద్యా సంవత్సరానికి సంబంధించిన సీబీఎస్ ఈ 10వ తరగతి బోర్డు పరీక్షలలో అద్భుత ఫలితాలను సాధించింది. మొత్తం 52 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరై, 100% ఉత్తీర్ణత (52/52) సాధించారు. పాఠశాల ప్రథముడు: ఎం. సందీప్ 477/500 (95.4%,ద్వితీయ స్థానం: టి. రిత్విక్ రెడ్డి ఉ డి. అయన్జిత్ 464/500 (92.8%) తృతీయ స్థానం: ఎస్. నిఖిల్ 462/500 (92.4% పాఠ శాల సగటు400/500 (ది80%) ఫలితాల సమగ్ర విశ్లేషణ డిస్టింక్షన్ (ా375/500)40/52 ఫస్ట్ క్లాస్(ా300/500)51/5ఉత్తీర్ణత శాతం100% (52/52) ఈ ఫలితాలు విద్యార్థుల కృషి, ఉపాధ్యా యుల మార్గదర్శకత్వానికి నిదర్శనం. మ్యానేజింగ్ డైరెక్టర్ సుందరయ్య, డైరెక్టర్ రామనాజీ, ప్రిన్సిపాల్ మీనా మిశ్రా విద్యార్థులను అభినందించి, ఉ పాధ్యాయుల కృషిని ప్రశంసించారు. ఈ ఫలితాలు క్రమశిక్షణ, కాన్సెప్ట్ స్పష్టత మరియు మంచి విద్యా వాతావరణానికి ప్రతిబింబం అని వర్ణించారు.

రైతు ఆదాయాన్ని పెంచే విధంగా ఉంచడమే లక్ష్యం : జిల్లా కలెక్టర్

పార్వతీపురం (వీరఘట్టం) , ఏప్రిల్ 16 (మననులో మాట) : జిల్లాలోని రైతుల ఆదాయాన్ని పెంచడంతో పాటు వారు ఆరోగ్యంగా ఉండేలా చేయడమే డిఏఆర్టిపి ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి వెల్లడిం చారు. జిల్లా వ్యవసాయ – గ్రామీణ పరివర్తన అమలుపై సమీక్షా సమావేశం వీరఘట్టం ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన గురువారం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పంట వైవిధ్యం, బహుళ పంటల సాగు, అధిక దిగుబడి మరియు అధిక విలువ కలిగిన పంటలపై దృష్టి పెట్టాలని రైతులకు సూచించారు. ముఖ్యంగా తడి భూముల్లో లాభదాయక పంటలను ప్రోత్సహించడంతో పాటు వరి పంట నుండి పంట మార్చిడి చేయాలని తెలిపారు. అలాగే పొలాల మ్యాపింగ్ చేసి తగిన పంటలను ఎంపిక చేయా లని, స్టెప్ ఫార్మింగ్ మరియు సమగ్ర వ్యవసాయం (పొలంలో చేపల పెంప కం వంటి విధానాలు) అమలు చేయా లని ఆదేశించారు. అవసరమైన చోట టెర్రస్ ఫార్మింగ్ మరియు బయో రిసోర్స్ సెంటర్ల అభివృద్ధిపై దృష్టి పెట్టాలన్నారు.

రైతుల ఆదాయం పెంచేందుకు తోట పంటల అభివృద్ధి మరియు మార్కెటింగ్ వ్యవస్థను బలోపేతం చేయాలని, ప్రతి 10 గ్రామాలకు ఒక స్థానిక మార్కెట్ ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే జీడిపండు ప్రాసెసింగ్ ద్వారా విలువ పెంపు చేయాలని తెలిపారు. బయో రిసోర్స్ సెంటర్ల అభివృద్ధి, ప్రతి రైతు ఇంట్లో సహజ వ్యవసాయ కూరగాయల తోట, ప్రతి ఇంటిలో మునగ చెట్టు పెంపకం, అవసరమైన చోట టెర్రస్ ఫార్మింగ్ అమలు చేయాలని సూచించారు. సాయిగోపాలపురం గ్రామంలో సహజ వ్యవసాయం ద్వారా విజయాన్ని సాధించిన రైతులను అభినందించి, వారి విధానాలను ఇతరులు అనుసరించాలని పిలుపునిచ్చారు. చివరిగా, ప్రతి రైతుకు వ్యక్తిగత లక్ష్యాలతో ప్రణాళికలు సిద్ధం చేసి, ఏటిఎం పంటలు

(తక్కువ కాలంలో ఆదాయం ఇచ్చే పంటలు) ప్రోత్సహి ంచాలని, అన్ని శాఖలు సమన్వయంతో పని చేసి రైతుల ఆదాయం పెంచాలని కలెక్టర్ గారు ఆదేశించారు. అంతకు ముందు రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలను తెలుసు కున్నారు. రైతులకు సకాలంలో నాణ్యమైన విత్తనాలు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. అలాగే యూరియా వినియోగాన్ని తగ్గించి, సహజ వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహిం చాలని అధికారులకు సూచించారు. అనంతరం ప్రకృతి వ్యవసాయం దిశగా విత్తనాలను వేశారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ పవార్ స్వప్నిల్ జగన్నాథ్, ప్రత్యేక ఉప కలెక్టర్ ఎస్.దిలీప్ చక్రవర్తి, గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాల కులు ఎ.విజయశాంతి, జిల్లా వ్యవ సాయ అధికారి, జిల్లా ఉద్యాన శాఖ అధికారి, స్పెషల్ ఆఫీసర్ , జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ ప్రకృతి వ్యవసాయ విభాగం, ఎంపీడీఓ , తహసీల్దార్, మండల వ్యవ సాయ, ఉద్యాన, వెటర్నరీ అధికారులు, గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

గడిసింగుపురం గ్రామంలో కిడ్నీ రోగులు అధికం

జియ్యమ్మవలస , ఏప్రిల్ 16 (మననులో మాట) : జియ్యమ్మవలస మండలం గడసింగపురం గ్రామంలో కిడ్నీ బాధితులను ఆదుకోవాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి కొల్లి గంగు నాయుడు మండల కార్యదర్శి కూరంగి సీతారాం కోరారు. గురు వారం ఆ బాధితులను కలిసి పరా మర్శించి ధైర్యంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా గంగు నాయుడు మాట్లాడుతూ గత ఐదేళ్లుగా కిడ్నీ బాధితులు ఆరుగురు చనిపోయారని అన్నారు. వీరు బొమ్మాలి కృష్ణ, బొమ్మలీ సింహాచలమమ్మ ,బొమ్మాలి మూగేశ్వరరావు ,దొనక కన్నయ్య, మీనక మజ్జి, దోనక మల్లేశ్వరరావు లు,కేవలం 45 నుండి 55 సంవత్సరాల వయస్సు లోనే మృత్యువు కిడ్నీ రూపంలో వెంటాడిందన్నారు. ప్రస్తుతం గ్రామంలో మరో 5 గురు బాధితులు గరుగుబిల్లి శివరాం, ధోనక గౌరమ్మ, దొరక రంగయ్య, పూవ్వల గౌరమ్మ, సాసుబిల్లి రాము కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నారని అన్నారు.. ఇంకా ఈ గ్రామంలో ఎంతమందికి కిడ్నీ వ్యాధి వ్యాపిస్తుందో తెలియదని అన్నారు. కేవలం 20 కుటుంబాలు ఉన్న దళితపేటలో 5 ఏళ్లలో ఆరుగురు చనిపోవడం మరో ముగ్గురికి కిడ్నీ సమస్య ఉండడం సమస్య తీవ్రతను తెలుపుతుందని అన్నారు. ఒక గడసింగపురమే కాకుండా జిఎంవలస మండలంలో మరికొన్ని గ్రామాల్లో బొడ్డవలస, కొత్తవలస ,సీమల వాని వలస గిరిజన గ్రామాల్లో కూడా గిరిజనులు కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నారని అన్నారు.వెంటనే ప్రభుత్వ అధికారులు స్పందించి గడసింగు పురంలో ఉన్న మంచినీటిని సమగ్రంగా పరీక్షలు చేయాలని గడసింగపురం కి ఫిల్టర్ చేసిన మంచినీటిని ప్రభుత్వమే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న బాధితులకు పెన్షన్ పదివేల రూపాయలు ఇప్పించాలని, పూర్తిగా ఉచిత వైద్యం ప్రభుత్వమే అందించాలని కోరారు. ఈ సమస్యపై స్థానిక ఎమ్మెల్యే జగదీశ్వరీ కలుగజేసుకొని గడసింగు పురం గ్రామాన్ని ఆదుకోవాలని కోరారు .సోమవారం గ్రీవెన్స్ లో కలెక్టర్ గారి దృష్టికి గడసింగపురం సమస్యను తీసుకువెళ్తామని అప్పటికీ సమస్య పరిష్కారం కాకపోతే ప్రజలను కదిలించి పెద్ద ఎత్తున పోరాడుతామని హెచ్చరించారు.

భారత్ ఆదివాసీ పార్టీకి మద్దేటి అంజిరెడ్డికి ఎటువంటి సంబంధం లేదు : రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు

గూడెం/ సీలేరు , ఏప్రిల్ 16 (మనసులో మాట) : భారత్ ఆదివాసీ పార్టీకి మద్దేటి అంజిరెడ్డికి ఎటువంటి సంబం ధం లేదని భారత్ ఆదివాసీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు తెలిపారు. వివరాల్లోకి వెళితే మద్దేటి అంజిరెడ్డి భారత్ ఆదివాసీ పార్టీ రంపచోడవరం నియోజకవర్గం ఇన్ చార్జ్ అని, పోలవరం జిల్లా ఇన్ చార్జ్ అని ప్రకటనలు చేసుకోవడం భారత్ ఆదివాసీ పార్టీ తీవ్రంగా పరిగణించింది. భారత్ ఆదివాసీ పార్టీ రాష్ట్ర కమిటీ రాష్ట్రంలో ఏ నియో జకవర్గానికి కూడా ఇన్ చార్జ్ లను నియమిం చలేదు,అలాగే కొత్తగా ఏర్పడిన పోల వరం జిల్లా ఇన్ చార్జ్ ని కూడా నియమిం చలేదు, కానీ అంజిరెడ్డి తనకు తానుగా ఇన్ చార్ట్ గా ప్రకటన చేసుకోవడం పార్టీ గమనించి వలుమార్లు హెచ్చరించిన వినకుండా అదే పరంపర కొనసాగిం చడం పార్టీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది.గతంలో పార్టీని మోసం చేసినప్పుడే హెచ్చరించడం జరిగింది, కానీ తన బుద్దిని మార్చుకోకుండా యదావిధిగా వ్యవహరిస్తు న్నాడు. ఇక పైనా పార్టీ రంపచోడవరం నియో జకవర్గం ఇన్ చార్జ్ అని కానీ , పోలవరం జిల్లా ఇన్ చార్జ్ అని కానీ ప్రకటన చేసినా, పార్టీ పేరుతో ఎటువంటి వసూళ్లకు పాల్పాడినా అంజిరెడ్డి పైనా పార్టీ పోలీస్ కేసు పెట్టవలసి వస్తుందని తీవ్రంగా హెచ్చరించారు.

తాడి తరలింపుకు స్థల పరిశీలన చేసిన ఎమ్మెల్యే పంచకర్ల

పరవాడ , ఏప్రిల్ 16 (మననులో మాట) : అనకాపల్లి జిల్లా పరవాడ మండలం తాడి గ్రామం తరలింపుకు భూ పరిశీలన చేసిన జనసేన పార్టీ ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షులు పెందుర్తి నియోజకవర్గం శాసనసభ సభ్యులు పంచకర్ల రమేష్ బాబు తాడి ప్రజల కల నెరవేరుస్తానని దశాబ్దాల కాలంగా ఎన్ని ప్రభుత్వాలు మారినా పరిష్కారం కాకుండా ఉండిపోయిన తాడి ప్రజల గ్రామ తరలింపు సమస్యను త్వరలోనే పరిష్కరిస్తానని పంచకర్ల రమేష్ బాబు హామీ ఇచ్చారు బుధవారం తాడి తరలింపు కోసం అనువైన ప్రదేశాన్ని ఎంపిక చేయడం కోసం పెద ముసిడి వాడ పంచాయతీలో కేటాయించిన స్థలాన్ని ఆయన పరిశీలించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు మాట్లాడుతూ తాను 2009 ఎన్నికల్లో ఎమ్మెల్యేగా ఉండగా దాదాపు తాడి తరలింపుకు కావలసిన చర్యలన్నీ చేపట్టానని, అయితే తరువాత వాటిపై ఎటువంటి చర్యలు జరగలేదన్నారు. ఇప్పటికీ మూడు ప్రభుత్వాలు మారిన ఆ సమస్య అలాగే ఉండిపోయింది అన్నారు. మళ్లీ 2024 ఎన్నికల్లో తన ఇచ్చిన హామీకి కట్టుబడి ఇప్పటికీ ఈ విషయంపై అసెంబ్లీలో మూడు సార్లు ప్రస్తావిం చానన్నారు. అదేవిధంగా అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో జిల్లాల వారీగా జరిగిన సమావేశంలో కూడా తాను తొలి ప్రాధాన్యతగా తాడి తరలింపు విషయాన్ని గుర్తు చేశానన్నారు. అనకాపల్లి జిల్లా కలెక్టర్ తో సమావేశాలు నిర్వహించమని, జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు కొల్లు రవీంద్ర తో కలిసి ఈ విషయంపై పలుమార్లు చర్చించడం కూడా జరిగిందన్నారు. అయితే తాడి తరలింపుకు కావలసిన స్థలం ఒకే చోట ఉండాలని ఉద్దేశంతో పెదముసిడి వాడ పంచాయతీలో స్థలాన్ని పరిశీలించడం జరుగుతుందని, అయితే ఇక్కడ అణువుగా కొంత స్థలమే ఉన్నప్పటికీ ఆర్డీవో , తహసీల్దార్ వంటి ఉన్నత అధికారులతో స్థల పరిశీలన చేసి కొండ ప్రాంతాన్ని చదును చేసి ఒకే చోట అర్హులందరికీ స్థలాలు కేటాయించాలని భావిస్తున్నట్లు అని తెలియజేశారు. తాడిలో ప్రతి నిర్వాసితుడికి అన్ని సౌకర్యాలతో సురక్షితంగా ఇక్కడికి తరలిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

అయితే ఇప్పటికే తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉన్న రాష్ట్రం ఎంత ఇబ్బంది అయినప్పటికీ సుమారు 500 కోట్ల వ్యయంతో ఈ తరలింపు ప్రక్రియ చేపడుతుందన్నారు. తాడిలో అనర్హులను ఏరివేసే పని అక్కడి ప్రజలే బాధ్యత తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పరవాడ మండల రెవెన్యూ అధికారి అరుణ్ కుమార్, మాజీ కార్పొరేటర్ నీల బాబు , మాజీ జెడ్పిటిసి సభ్యులు పైలా జగన్నాథ రావు , సీనియర్ నాయకులు పంచకర్ల ప్రసాద్ రావు , మండల పార్టీ అధ్యక్షులు బొద్దపు శ్రీనివాసరావు , వియ్యపు చిన్న, మండల ప్రధాన కార్యదర్శి కరణం నరసింహారావు, జిల్లా కార్యవర్గ సభ్యులు బుగిడి రామ గోవింద రావు మాజీ సర్పంచులు చింతకాయల ముత్యాలు , మోటూరు సన్యాసి నాయుడు బొడ్డపల్లి అప్పారావు, తదితర పరవాడ మండలం ఉమ్మడి ఎన్ డి ఏ కూటమి నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

గాజువాక మైనారిటీ సెల్ ఆధ్వర్యంలో పల్లా రెండవ సారి అధ్యక్షులు గా ఎంపిక పై సంబరాలు

గాజువాక , ఏప్రిల్ 16 (మననులో మాట) : రాష్ట్ర టిడిపి అధ్యక్షులుగా రెండోసారి పల్లా శ్రీనివాసరావు ఎంపికైన సందర్భంగా విశాఖ లో ఎక్కడకక్కడ సంబరాలు చేపట్టారు. గాజువాక టిడిపి కార్యాలయంలో గాజువాక తెలుగుదేశం పార్టీ మైనారిటీ సెల్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షుడిగా రెండవసారి పల్లా శ్రీనివాసరావుని ఎంపిక చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కి, యువ నాయకులు నారా లోకేష్ కి కృతజ్ఞతలు తెలిపారు.కష్టపడిన వారికి తెలుగుదేశం పార్టీలో గుర్తింపు ఉంటుందని అన్నారు. నమ్ముకున్న సిద్ధాంతానికి కట్టుబడి ఉండే నాయకుడు పల్లా శ్రీనివాసరావు ని అన్నారు. ఈ కార్యక్రమంలో 66వ వార్డు టిడిపి ఇంచార్జ్ గోమాడ వాసు, గాజువాక తెలుగుదేశం పార్టీ మైనారిటీ అధ్యక్షులు షేక్ రెహమాన్, గాజువాక మైనారిటీ ఇంచార్జ్ హఫీజ్ రెహమాన్, మైనార్టీ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ మదీనా ముస్వర్, మైనారిటీ ఉపాధ్యక్షులు మహమ్మద్ ఆరిఫ్, 66వ వార్డు తెలుగుదేశం పార్టీ మైనారిటీ అధ్యక్షులు మహమ్మద్ బాషా, ఖాదర్ , గౌస్ ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

మౌలిక సదుపాయం లేక గిరిజనులకు తప్పని కష్టాలు

- డోలి మోతతో ఆసుపత్రికి తరలిస్తున్న గ్రామస్తులు

అనంతగిరి , ఏప్రిల్ 16 (మననులో మాట) : అల్లూరి జిల్లా అనంతగిరి మండలం లుంగపర్తి పంచాయతీ కి కూతవేటు దూరంలో ఉన్న మల్లెపాడు గ్రామంలో పాంగి బాబురావు అనారోగ్యం పాలవడంతో డోలిమోతతో ఆసుపత్రికి తరలించిన గ్రామస్తులు మల్లెపాడు గ్రామంలో ఎవరికి ఏ జబ్బు వచ్చినా డోలిమోత కష్టాలు తప్పడం లేదని ఆ గ్రామ గిరిజనులు ఆవేదన చెందారు గ్రామం నుండి రోడ్డు ఎక్కాలంటే భారీ వర్షాలు కురిస్తే గెడ్డ దాటడం ప్రాణ సంకటంగా మారుతుందని గ్రామస్తులు పుట్టబోయిన లచ్చన్న పుట్టబోయిన పండన్న బిసాయి రామన్న బిసాయి సోమేశ్వరరావు తెలిపారు అదేవిధంగా అనంతగిరి మండలం వేంగడ పంచాయతీ బందవలస గ్రామంలో సరైన రోడ్డు సౌకర్యం లేక దశాబ్దాలుగా అధికారుల చుట్టూ తిరిగిన ఎవరూ పట్టించుకోవడంలేదని అలాగే గ్రామంలో పాఠశాల భవనం లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నం దున గ్రామంలో పాఠశాల భవనం మంజూరు కావడంతో ఇసుక సిమెంటు తరలించడం కోసం భారీ వర్షాల కారణంగా కొట్టుకుపోయిన కల్వర్టును గ్రామస్తులంతా కలిసి బండరాలను పేర్చి స్వయంగా రోడ్డు నిర్మించుకుంటున్నమని ఇటువంటి రోడ్డు సౌకర్యం లేని గ్రామాలకుప్రభుత్వం స్పందించి మౌలిక సదుపాయం కల్పించాలని గ్రామస్తులు నందుల ప్రసాదు చంపి రాంబాబు అప్పన్న తెలిపారు

రీ-సర్వే పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు జేసీ



పార్వతీపురం , (మననులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 16 : జిల్లాలో జరుగుతున్న ప్రతిష్టాత్మక రీ-సర్వే ప్రక్రియను అత్యంత పారదర్శకతతో, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని, నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి హెచ్చరించారు. వెరిఫికేషన్ ప్రక్రియలో ఎటువంటి తప్పులు జరగడానికి వీలు లేదని, ఒకవేళ ఏవైనా పొరపాట్లు జరిగితే, దానికి సంబంధిత అధికారులే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. అధికారులకు వెరిఫికేషన్ ప్రక్రియపై ఏవైనా సందేహాలు ఉన్నా లేదా అవగాహన లోపం ఉన్నా, వెంటనే వాటిని నివృత్తి చేసుకోవాల్సిన బాధ్యత మీపైనే ఉందన్నారు. ఎటువంటి సందేహం ఉన్నా నిస్సంకోచంగా తహశీల్దార్ లేదా ఆ పై అధికారులను సంప్రదించ వచ్చని జేసీ స్పష్టం చేశారు. ప్రతి అంశంపై స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరుగుతోందని, ఎటువంటి అస్పష్టతకు తావులేకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. పనిలో నిర్లక్ష్యం వహించి, వెరిఫికేషన్ లో తప్పులు చేస్తే ఉపేక్షించేది లేదని, నిబంధనల ప్రకారం కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని జేసీ తేల్చిచెప్పారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో రీ-సర్వే పురోగతి, మ్యుటేషన్ల పెండింగ్ అంశాలపై జేసీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 3వ విడత రీసర్వే పూర్తిచేసి, తుది ఆర్ ఓ ఆర్ వచ్చిన పిదపే 4వ విడత రీసర్వే పనులు చేపట్టాలని ఆదేశించారు. అందులో ఏ గ్రామానికి డీ ఎల్ ఆర్ ముందుగా ఇవ్వగలరో, అటువంటి వాటిపై దృష్టి సారించాలని అన్నారు. విఆర్ఓ లాగిన్‌లో పెండింగ్‌లో ఉన్న మ్యుటేషన్లను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. క్షేత్రస్థాయి రికార్డులకు, ఆన్‌లైన్ డేటాకు మధ్య వ్యత్యాసం లేకుండా చూడాలని సూచించారు. వచ్చే వారం నాటికి (శనివారం లోపు) నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవాలని, వెరిఫికేషన్ ప్రక్రియను తదుపరి స్థాయికి తీసుకెళ్లాలని తహశీల్దార్లకు, ఆర్ఐ లకు గడువు విధించారు. ప్రతి రీ-సర్వే గ్రామానికి ఒక అంకితభావం కలిగిన విఆర్ఓ ఉండేలా చూడాలని, గ్రౌండ్ వాలిడేషన్ నుండి మ్యుటేషన్ల ఫైల్స్ బిల్డప్ వరకు ఎక్కడా ఆలస్యం జరగకూడదని ఆదేశించారు. జి టీ రిజిస్టర్, ఓ ఆర్ ఐ రికార్డులు, ఎఫ్ పి ఓ ఎల్ ఆర్ రికార్డులపై మండలాల వారీగా ఆరా తీశారు. క్షేత్రస్థాయిలో వివిఎస్ మరియు విఆర్ఓలు సమన్వయంతో పని చేస్తూ, వచ్చే శనివారం నాటికి నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో సబ్ కలెక్టర్ ఆర్.వైశాలి, జిల్లా సర్వే మరియు భూరికార్డుల అధికారి ఎం.శ్రీనివాసరావు, డిఐఓఎస్ ఎంఎస్, ఆర్ఎస్డిటిలు, తహసీల్దార్లు, ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

దుర్గాలమ్మ పండగకు లాలం భరత్ విరాళం

భక్తి, సేవా భావం ప్రజలకు సందేశం

రాంబిల్లి , ఏప్రిల్ 16 (మననులో మాట) : రాంబిల్లి మండలం లాలంకోడూరు శివారు పెద్ద యాతపాలెం గ్రామ దేవత దుర్గాలమ్మ పండగ సందర్భంగా టిడిపి మండల అధ్యక్షుడు లాలం భరత్ కుటుంబ సమేతంగా 50,000 విరాళాన్ని అంద జేశారు. ఆధ్యాత్మిక వాతావరణం నడుమ నిర్వహిం చిన ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, పార్టీ కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా భరత్ మాట్లాడుతూ, గ్రామ దేవతల పండుగలు మన సంస్కృతి, సంప్రదాయాల ప్రతిబింబమని తెలిపారు. దుర్గాలమ్మ ఆశీస్సులతో గ్రామంలో శాంతి, సౌభ్రా తృత్వం నెలకొనాలని కోరుకున్నారు. సమాజం లో ఐక్యత పెంపొం దించేందుకు ఇలాంటి పం డుగలు ఎంతో దోహదం చేస్తాయని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ వంతుగా సేవా కార్యక్రమాల్లో పాల్గొ ని గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని పిలుపు నిచ్చా రు. ఈ కార్యక్రమం లో లాలం అభిరామ్, నాని, మాకిరెడ్డి అప్పారావు, పార్టీ కార్యకర్తలు, పెద్ద యాతపాలెం గ్రామస్తులు పాల్గొన్నారు.

రామలింగేశ్వరుడికి మాస శివరాత్రి పూజలు

గాజువాక , ఏప్రిల్ 16 (మననులో మాట) : స్టీల్ ప్లాంట్ బీసీ గెటు లోపల కొలువైన అతి పురాతన శివాలయం శ్రీ పర్వత వర్ధిని రామలింగేశ్వరుని ఆలయంలో మాస శివరాత్రి సందర్భంగా గురువారం వేకుజా మునుండే మహాశివునికి రుద్రాభిషేకాలు పంచామృత అభిషేకాలతో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో స్టీల్ ప్లాంట్ గుత్తే దారు కొండ్రెడ్డి రాంబాబు ఆర్థిక సాయంతో పూజా కార్యక్రమాలు అన్న నమారాధన నిర్వహించారు. ఈ నందర్భంగా ఆలయ కమిటీ నభ్యులు మాట్లాడుతూ ప్రతి మాస శివరాత్రికి మహా శివునికి రుద్రాభిషేకలతో పాటు ఆలయ ప్రాంగణంలో ఉన్న శ్రీదేవి భూదేవి నమేత వెంకటేశ్వర స్వామికి శ్రీ వల్లి దేవసేన సుబ్రహ్మ ణ్యం స్వామికి అయ్యప్ప స్వామికి ఆంజనేయ స్వామికి నవగ్రహాలకు ప్రత్యేక పూజలు చేస్తుంటామని ఆలయ అర్చకులు నాగేశ్వర శర్మ ఆధ్వర్య ంలో నిత్య పూజ కైంకర్యాలు జరుగుతయని తెలిపారు. ముఖ్యంగా స్టీల్ ప్లాంట్ దినదిన అభివృద్ధి చెంది లాభాల బాటలో ఉ ంటూ కార్మికుల ఆర్థిక ప్రయోజ నాలు కాపాడాలని భక్తులు మహాదేవుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బద్రు నాయక్, యేల్లేటి శ్రీనివాసరావు, ధర్మాల కనకా రెడ్డి, నడుపూరు శ్రీనివాస్, నాగభూషణ్ రమేష్, కాళిదాస్,ఏడుకొండలు లతోపాటు స్టీల్ ప్లాంట్ ఉన్నత అధికారులు ఉద్యోగులు ఒప్పందా కార్మికులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

17న మినీ జాబ్ మేళా

విజయనగరం , (మననులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 16 : జిల్లా ఉపాధి కార్యాలయ ఆధ్వర్యంలో ఈ నెల 17న పట్టణంలోని మహారాజా స్వయంప్రతిపత్తి కళాశాలలో మినీ జాబ్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి ఆర్. వహీదా ఒక ప్రకటనలో తెలిపారు. శు క్రవారం ఉదయం 10:30 గంటలకు ప్రారంభమయ్యే ఈ నియామక ప్రక్రియలో ప్రముఖ సంస్థలైన టాటా ఎలక్ట్రానిక్స్, మెడ్‌ప్లస్, క్వెస్ కార్ప్ మరియు అపోలో ఫార్మసీలు పాల్గొంటున్నాయని ఆమె పేర్కొన్నారు. ఈ జాబ్ మేళాకు 10వ తరగతి నుంచి డిగ్రీ లేదా డిప్లొమా ఉత్తీర్ణులై, 18 నుండి 30 ఏళ్ల మధ్య వయస్సు గల అభ్యర్థులు అర్హులని వెల్లడిం చారు. ఎంపికైన వారికి నెలకు 12,600 నుండి ?20,000 పైగా వేతనం లభిస్తుందని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ వెంట రెజ్యూమ్, విద్యార్హత ధ్రువీకరణ పత్రాలతో పాటు ఎంప్లాయ్‌మెంట్ కార్డ్ తీసుకురావాలని సూచించారు. జిల్లాలోని నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని నద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా కోరారు.

మెటల్ మరియు రబ్బర్స్ యూనిట్ ఏర్పాటు నిర్ణయాన్ని రద్దు చేయాలి : గని శెట్టి

మునగపాక , ఏప్రిల్ 16 (మననులో మాట) : మునగపాక మండలంవెంకటాపురంలో అక్రమంగా ఏర్పాటు చేస్తున్న ప్రాసెసింగ్ యూనిట్ స్థాపనకు ఏ విధమైన అనుమతులు ఇవ్వద్దని డిమాండ్ చేస్తూ వెంకటాపురం సచివాలయం మీదట గురువారం ఆందోళన నిర్వహించి గ్రామపంచాయతీ కార్యదర్శి బాలకృష్ణకి మెమోరాండం అందజేశారు. ఈ సందర్భ ంగా సిఐటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గని శెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ మునగపాక మండలం వెంకటాపురం గ్రామంలో సర్వేనెంబర్ 332/2 లో ఈ సంస్థ వారు ప్రభుత్వం నుండి ఏ విధమైన అనుమతులు లేకపోయినా భూమి పూజలు నిర్వహించి పరిశ్రమ నిర్మాణానికి సిద్ధమవుతున్నారు. ఈ ప్రాసెసింగ్ యూనిట్ నిర్మాణం జరిగితే తీవ్రమైన కాలుష్యం ప్రజల ఆరోగ్యాలు నాశనం అయ్యే ప్రమాదం ఉందని గని శెట్టి అన్నారు. దీనికి ఆనుకొని నివాసాలు కలిగిన ప్రజలు ఉన్నారు, పర్యావరణానికి నష్టం కలిగించే ఈ యూనిట్ కి ఏ విధమైన అనుమతులు పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ , రెవెన్యూ, పరిశ్రమల శాఖ ఏ విధమైన అనుమతులు ఇవ్వద్దని గని శెట్టి కోరారు. భూగర్భజలాల నాశనం అయ్యే అవకాశం ఉంది. సంబంధిత అధికారులు పరిశీలించి ఆ నిర్మాణ పనులను తక్షణమే నిలిపివేయాలని గని శెట్టి డిమాండ్ చేశారు. ఏ విధమైన నిర్మాణ పనులు జరక్కుండా చూడాలని అన్నారు.గ్రామంలో ఉన్న గృహాలకు సుమారు 25 మీటర్ల దూరంలో ఉంది. అలాగే ఇప్పటికే నివాసాల కోసం లేఔట్ లు కలిగి ఉన్నాయన్నారు. వెంటనే స్థల పరిశీలన చేసి బాధ్యులపై చట్టపరమైన కఠినమైన చర్యలు తీసుకోవాలి గని శెట్టి డిమాండ్ చేశారు.ప్రజల ఆరోగ్యం మరియు పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని గని శెట్టి డిమాండ్ చేశారు లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఈఈ కి , ఎంపీడీవో, తాసిల్దార్ కి ఫిర్యాదులు పంపించడం జరిగింది. కార్య క్రమంలో ముదిరాజ్ మాధవర్మ, ఎస్ బ్రహ్మాజీ, జి చిన్నారావు, పి నూకరాజు, తదితరులు పాల్గొన్నారు.

పార్టీ కోసం ప్రాణం త్యాగం కైనా సిద్ధం

వెయ్యి కోట్లతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు : పార్వతీపురం శాసనసభ్యులు బోనెల

పార్వతీపురం , ఏప్రిల్ 16 (మననులో మాట) : తెలుగుదేశం పార్టీ కోసం నా ప్రాణాలు ఇవ్వడానికైనా సిద్ధమని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ చంద్ర అన్నారు. సీతానగరం మండలం లోని 35 గ్రామపంచాయతీల నాయకు లతో స్థానిక మండల కేంద్రంలో ప్రవేటు భవనంలో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ తెలుగు గౌరవం కోసం, తెలుగు వారి ఆత్మ అభి మానం కోసం ఏర్పాటు చేయడం జరిగిం దన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పార్వతీపురం నియోజకవర్గం చాలావరకు వేనుకబడి ఉండేదని, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతి పనికి నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేయడం జరుగు తుం దని అన్నారు. నా మీద నమ్మకం ఉ ంచి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎమ్మెల్యే టికెట్ ఇవ్వడంతో ప్రజలు ఆదరించి నన్ను ఎమ్మెల్యేగా గెలిపించారని అన్నారు. ముఖ్య మంత్రి ప్రజలు ఇచ్చిన ఆ గౌరవాన్ని నిలబెడతానని, అవసరమైతే పార్టీ కోసం నా ప్రాణమైన ఇస్తానని అయ న తెలిపారు. పార్టీలో ప్రతి ఒక్క సభ్యుడు పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్క కార్యకర్త మరొక ఘట్టం ముందుకెళ్లే వరకు కలిసికట్టుగా పనిచేయాలని,పార్టీ కోసమేమనమంతా కష్టపడాలని ఆయన అన్నారు.సీతానగరం మండలంలో 35 గ్రా మ పంచాయతీల్లో మన పార్టీ జెండా స్థానిక ఎలక్షన్లో ఎగరేయాలని,అందుకు మన మం తా కలిసికట్టుగా పనిచేయాలని పిలుపు నిచ్చా రు.అనంతరం యువనేత నారా లోకేష్ బాబు కు జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియ మించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కేకును కట్ చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయ కులు,కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

పిల్లలను జంక్ ఫుడ్స్ కు దూరంగా ఉంచాలి : ఐసిడిఎస్ సూపర్వైజర్ కే అన్నపూర్ణ

మునగపాక , ఏప్రిల్ 16 (మననులో మాట) : ఆరోగ్యానికి అనారోగ్యం కలిగించే జింక్ ఫుడ్స్ ను పిల్లలకు దూరంగా ఉంచాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ కే అన్నపూర్ణ విజ్ఞప్తి చేశారు. గురువారం మునగపాక అంగన్వాడి కేంద్రం 4 పరిధిలో వాసన పక్కవాడి పై అవగాహన ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. ఇంట్లో తయారుచేసిన పదార్థాలు పిల్లలకు ఇవ్వాలని, పిల్లల్లో బుద్ధి వికాసానికి అవసరమైన కార్యక్రమాలు అంగనవాడి కేంద్రాల ద్వారా చేపట్టాలని మహిళల ఆరోగ్యంపై ప్రత్యేకమైన శ్రద్ధ వహించాలని ఆమె సూచించారు. ఇంట్లో తయారుచేసిన వంటకాలు అన్ని పిల్లలకు పెట్టాలని, బయట తయారైన జంక్ ఫుడ్స్ పిల్లలకు అలవాటు చేస్తే అనారోగ్యం సంభవిస్తుందని ఆమె ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తఉమాదేవి తో పాటు విద్యార్థుల తల్లులు పాల్గొన్నారు.

పరిశ్రమల్లో అసంఘటిత కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాలి : సిపిఐ నాయకుల డిమాండ్

మల్కాపురం , ఏప్రిల్ 16 (మనసులో మాట) : కోరమండల్ ఇంటర్నేషనల్ ఫెర్టిలైజర్స్ సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్టర్ కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాలంటూ సిపిఐ పార్టీ నాయకులు గురువారం కోరమండల్ ఇంటర్నేషనల్ ప్రధాన ద్వారం వద్ద తమ నిరసన కార్యక్రమాన్ని తెలియజేశారు. ఈ నిరసన కార్యక్రమానికి విశాఖ పట్నం కాంట్రాక్ట్ లేబర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి జెవి సత్యనారాయణమూర్తి హాజరై మాట్లాడుతూ యాజమాన్యం మొండి వైఖరి నశించాలి, కోరమండల్ కాంట్రాక్టర్లు వేతన ఒప్పందాలు సక్రమముగా అమలు చేయాలి కోరమండల్ లో పనిచేస్తున్న కాంటాక్ట్ కార్మికులకు కనీస జీతభత్యాలు ఇవ్వాలని గత 15 మార్లు చర్చించు కోవడం జరిగిందని ఇప్పటికైనా పెరుగుతున్న ధరలను దృష్టిలో పెట్టుకొని కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కాంట్రాక్ట్ కార్మికులందరినీ కలుపుకొని కోరమండల్ కర్మాగారాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కార్యదర్శి సిహెచ్ సత్యనారాయణ రెడ్డి, కోలాట శంకర్రావు, ప్రకాష్ మహాలక్ష్మి , కే సత్యనారాయణ, పారిశ్రామిక ప్రాంతం కన్వీనర్ గుడాల రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

జీవనోపాధి రుణ ప్రణాళిక భాగంగా శిక్షణ కార్యక్రమం

మునగపాక , ఏప్రిల్ 16 (మనసులో మాట) : మునగపాక మండలం లో వెలుగు ఆఫీస్ లో మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు వసంత లక్ష్మి ఆధ్వర్యంలో వెలుగు వివో ఏ లకు, ఈ నారి లకు సీఆర్పీ లకు 2026-27 సంవత్సరం లో జీవనోపాధి ఋణ ప్రణాళిక భాగంగా శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమం ద్వారా ఎంటర్ప్రెనేర్ ను ఒక్క గ్రామం లో 20 మందిని తయారు చేసి ప్రతీ మహిళా లక్షాధికారులనుతయారు కావలెను అని ఒక్క సంవత్సరానీ కి. రూ 200000 రూపాయలు సంపాదన కలిగే ల ప్రతీ మహిళా తయారు కావలిబ్యాంకు ఋణంలు,శ్రీనిధి,ఉన్నతీ సిఐఎఫ్ఋణం సక్రమంగా వినియోగించు కోవాలి అని తెలియజేసినారు. ఈ కార్యక్రమం నికి ఎంపీడీవో ఉషారాణి గర్రి హాజరుకావడం జరిగింది, ఎంపీడీఓ మాట్లాడాతూ, ఈ సంవత్సరం లో జీవనోపాధి లు కొరకు అవసరమై న వారికీ మాత్రమే రుణాలు ఇవ్వాలని, ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు ప్రకారం ప్రతి మహిళా లక్షధికారి కావాలని చెప్పారు, కాబట్టి అవింగా చెయ్యాలని చెప్పడం జరిగింది. అలాగే ఎండలు ఎక్కువ గా ఉన్న కారణం గా ప్రతి ఒక్కరు ఉదయం 10:00 గంటలోపు పని ముగించుకొని ఇంటి వద్ద ఉండాలని చెప్పడం జరిగింది, చలివేంద్ర ఏర్పాట్టు చేసి అందరికి దాహము తీర్చిలి అని. ఈ సమావేశం మునగపాక యూబీఐ నాగులపల్లి బి ఎం. సమావేశం నకు హాజరు కావటం జరిగింది . ఏపిఎం వై.బాల రాజు. సిసిఎస్ వేణు. మోది నాయుడు. శ్రీను నాగమణి. అకౌంటెంట్. వెంకట లక్ష్మి.. త్రివేణి హాజరు కావటం జరిగింది.

ప్రత్యక్ష రాజకీయాల్లోకి దువ్వాడ బాబా...

- పలాస రాజకీయ తెరపైకి ప్రత్యామ్నాయ నాయకుడుగా " దువ్వాడ " అరంగేట్రం
- రాజకీయాలలో దువ్వాడ శ్రీధర్ ఆర్ ఎంట్రీ పై పలాస రాజకీయ వర్గాల్లో చర్చ

పలాస , ఏప్రిల్ 16 (మనసులో మాట) : ప్రజలతో మమేకమైన నేత అంటే నిరంతరం ప్రజల మధ్య ఉంటూ, వారి సమస్యలను విని, పరిష్కారానికి కృషి చేసే వ్యక్తి. నిత్యం ప్రజల కష్టాల్లో పాలుపంచుకుంటూ, నాయకత్వ లక్షణాలతో ప్రజల నమ్మకాన్ని చూరగొనే నాయకులే నిజమైన ప్రజానేతలుగా గుర్తింపు పొందుతారు. సామాజిక స్పృహ కలిగిన చైతన్యవంతులు, మేధావులు రాజకీయాల్లోకి రావడం ప్రజాస్వామ్య బలోపేతానికి, సామాజిక న్యాయ సాధనకు అత్యవసరం. ప్రజల్లో నమ్మకమైన విశ్వాసం కలిగిన నాయకత్వం అంటే నిబద్ధత, సేవ, పారదర్శకత తో ప్రజల అవసరాలను తీర్చే విధంగా ఉండాలి. నేటి యువతరం కూడా ఇటువంటి నాయకత్వాన్ని కోరుకుంటుంది. ఆ కోవలోనే అరుదైన యువనేతలలో పలాస కు చెందిన ప్రముఖ సామాజికవేత్త, న్యాయవాది దువ్వాడ శ్రీధర్ (బాబా) ఒకరు. ఒక రైల్వే ఉద్యోగి మరియు కార్మిక నాయకుడు కుమారుడైన దువ్వాడ శ్రీధర్ తండ్రి వలె సామాజిక స్పృహ కలిగి ఉండడమే కాక, వివిధ కార్మిక సంఘాలకు నేతృత్వం వహిస్తూ.. పేద ప్రజల వకీల్ సాహెబ్ గా, శివాజీ నగర్ షిరిడి సాయిబాబా ఆలయ ధర్మకర్తగా, నిత్యాన్నదాతగా పలాస నియోజకవర్గ ప్రజల్లో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సుస్థిరం చేసుకున్నారు. కరోనా కష్టకాలంలో కూడా పలాస రూరల్ మండలంలో వివిధ గ్రామాల ప్రజలకు నిత్యవసర వస్తువులు అందజేసి, మానవత్వాన్ని చాటుకున్నారు. అంతేకాక వివిధ దేవాలయాల నిర్మాణానికి పెద్ద మొత్తంలో భూరి విరాళాలు అందజేస్తూ.. ఆధ్యాత్మికతను చాటుకున్నారు. ఓ పక్క ఆధ్యాత్మిక చింతన కలిగి వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, మరోపక్క సమాజంపట్ల సామాజిక స్పృహ కలిగి ఉండడమే కాక, వివిధ ప్రజా సమస్యలపై రెండు దశాబ్దాల నుంచి ప్రజలతో మమేకమవుతూ.. రాజీలేని పోరాట ఉద్యమాలు చేపట్టడం ఒక ఎజెండాగా కొనసాగిస్తున్నారు. ఒకప్పుడు పలాసలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేని రోజుల్లో స్థానిక విద్యార్థి, విద్యార్థినులు ఇతర ప్రాంతాలైన టెక్కలి, బారువ, శ్రీకాకుళం చదువుకోవడానికి నానా అగచాట్లు పడేవారు. వారి కష్టాలను చూసి చలించిపోయి.. పలాసలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల సాధనకై అన్ని వర్గాల ప్రజలను చైతన్య పరచి, ప్రజా ఉద్యమాన్ని చేపట్టి.. నాడు టిడిపి ప్రభుత్వంలో భారీ స్థాయిలో నిరసన ర్యాలీ దువ్వాడ శ్రీధర్(బాబా) నేతృత్వంలో చేపట్టడం జరిగింది. ఆ తర్వాత వచ్చిన వైఎస్ఆర్సిపి ప్రభుత్వం లో ఒక ప్రధాన అజెండాగా.. మేనిఫెస్టోలో తీసుకోవడంతో, ఎట్టికేలకు పలాసలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయడం జరిగింది. ఒక విధంగా పలాసలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుతో ఈ ప్రాంత అభివృద్ధికి బెంచ్ మార్క్ గా నిలిచిందనే చెప్పాలి. అలాగే కళింగ కోమటి సామాజిక వర్గానికి చెందిన నిరుపేద విద్యార్థి డోకి హరీష్ పై నాడు టిడిపికి చెందిన కొందరు దుండగులు దాడి చేసి, చావుకు కారణభూతులు కాగా, మృతుడు కుటుంబానికి న్యాయం జరగాలంటూ పలాస ప్రభుత్వ ఆసుపత్రి నుంచి కాశీబుగ్గ మూడు రోడ్డు జంక్షన్ వరకు శవపేటికతో నిరసన ర్యాలీ నిర్వహించి , మృతుడి కుటుంబానికి అండగా నిలవడంలో దువ్వాడ శ్రీధర్ (బాబా) పోరాట పటిమ పలాస ప్రజల్లో ఒక ధైర్యాన్ని ఇచ్చింది. కరోనా కష్టకాలంలో పలాస రూరల్ మండలంలో అనేక గ్రామాల్లో నిరుపేదలకు నిత్యావసర వస్తువులు ఇంటింటా అయన పంపిణీ చేసి, మానవత్వాన్ని చాటుకున్నారు. పలాసలో శివాజీ నగర్ లో షిరిడి సాయిబాబా మందిరం నిర్మించడమే కాక, ప్రతినిత్యం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి, ఎందరో నిరుపేదలు, అభాగ్యుల ఆకలిని చేర్చడమే కాక, ప్రముఖ పర్వదినాల్లో భారీ అన్న సమారాధన కార్యక్రమాలు నిర్వహిస్తూ.. అన్ని వర్గాల ప్రజలను ఆకట్టుకుంటూ.. ఆధ్యాత్మిక వేత్తగా ముద్రపడ్డారు. అంతేగాక పలాస నియోజకవర్గ పరిసర ప్రాంతాలలో వివిధ దేవాలయాలు నిర్మాణంలో తన వంతు ఆర్థిక సాయం అందిస్తూ.. ఆధ్యాత్మిక సేవలో భాగస్వామ్యం కావడం ఆయనకు పరిపాటిగా మారింది. ఈ నేపథ్యంలో

సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు పలాస పిఎసిఎస్ అధ్యక్షుడుగా అన్నదాతల సంక్షేమానికి తన వంతుగా కృషి చేసి, వారు నుంచి కూడా ప్రశంసలు అందుకున్న నాయకుడుగా దువ్వాడ శ్రీధర్(బాబా) ఎదిగారు. ఇటీవల కాలంలో పలాస నియోజకవర్గంలో జరుగుతున్న కొన్ని ప్రజా సమస్యలపై స్పష్టమైన ఎజెండాతో పోరుబాటకు ఆయన శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా రాష్ట్రంలో అత్యధిక వెనకబడిన జిల్లాలో ఒకటైన శ్రీకాకుళం జిల్లా పలాస ప్రాంతాన్ని రాష్ట్ర ప్రభుత్వం జిల్లాగా పలాస ను ప్రకటిస్తామని మాట ఇచ్చి తప్పిన తీరుపై దువ్వాడ శ్రీధర్ (బాబా) తీవ్రంగా తప్పు పట్టారు. పలాస జిల్లా కేంద్రం గా ప్రకటించాలంటూ పోరాట ఉద్యమానికి తొలి అడుగులు వేశారు. పలాస జిల్లా కేంద్రం ప్రకటించేదాకా పోరాటం ఆపేది లేదని, అందుకు ఎందాకైనా వెళ్తామంటూ, క్షేత్రస్థాయిలో అన్ని వర్గాల ప్రజలను చైతన్య పరుస్తూ.. ఆయన ముందుకు దూసుకుపోతున్నారు. అదేవిధంగా పలాస- కాశీబుగ్గ పురపాలక సంఘంలో ఇష్టారాజ్యంగా ఇంటి పనులు పెంపు దలపై వ్యతిరేకిస్తూ, పెంచిన ఇంటి పనులు వెంటనే తగ్గించాలంటూ, అందుకు తగ్గ న్యాయపోరాటానికి ఆయన సిద్ధమయ్యారు. ప్రతి ఆట 15% ఇంటి పన్ను పెంపు పట్ల పట్టణ ప్రజలకు పెను భారంగా మారుతోందని, తక్షణం ఇంటి పన్ను తగ్గించాలంటూ.. ఆయన గట్టిగా డిమాండ్ చేస్తున్నారు. మరో అంశం ఏమంటే పలాస నియోజకవర్గ పరిధిలో గల నువ్వల రేవు గ్రామానికి చెందిన ఒక మత్స్యకార ఇంజనీరింగ్ విద్యార్థి మువ్వల నగేష్ ఐదేళ్ల క్రితం శివాని ఇంజనీరింగ్ కాలేజీలో అనుమానాస్పదంగా మృతి చెందిన తీరుపై ఇంతవరకు విచారణ జరగక పోవడంపై, మృతుడు నగేష్ కుటుంబ సభ్యులకు తగిన న్యాయం జరగకపోవడంపై దువ్వాడ శ్రీధర్(బాబా) ఈ అంశంపై న్యాయ పోరాటానికి సిద్ధపడ్డారు. హత్య కావించబడిన మువ్వల నగేష్ కుటుంబానికి తక్షణం న్యాయం జరగాలంటూ.. దువ్వాడ శ్రీధర్ స్థానిక నువ్వల రేవు గ్రామస్తులతో కలిసి కాశీబుగ్గ బస్టాండ్ సమీపంలో గల మాత్మ గాంధీ విగ్రహం ముందు భారీ ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టి అందర్నీ ఆకట్టుకున్నారు. ఒక దశలో దువ్వాడ శ్రీధర్ ను పోలీసులు అరెస్ట్ చేసినప్పటికీ, ఏమాత్రం వెనకంజ వేయకుండా ఆయన న్యాయస్థానాన్ని ఆశ్రయించి న్యాయ పోరాటాన్ని కొనసాగిస్తున్నారు. అలాగే పలాస నియోజకవర్గంలో అధిక ధరలకు మద్యాన్ని విక్రయిస్తూ, విచ్చలవిడిగా బెల్టు షాపులను నిర్వహిస్తూ, మద్యం ప్రియులను ఇష్టారాజ్యంగా ఎమ్మార్పీ ధరలు కంటే మద్యాన్ని అక్రమంగా అధిక ధరలకు విక్రయిస్తూ, దోపిడీ చేస్తున్న మద్యం సిండికేట్లు తీరుపై ఆయన ప్రశ్నిస్తూ.. ఎక్సైజ్ శాఖ దృష్టి సాధించే విధంగా న్యాయ పోరాటం కొనసాగిస్తున్నారు. ఇక్కడ మద్యం సిండికేట్లు అధికార పార్టీకి చెందిన ఒక ప్రజా ప్రతినిధి నిర్వహించడం విశేషం. అదేవిధంగా పలాస నియోజకవర్గం లో ఇష్టారాజ్యంగా కొనసాగుతున్న భూకబ్జాలు, చెరువుల ఆక్రమణలు, కొండలు, కాలువలు ఆక్రమణలు కొనసాగిస్తున్న భూ కబ్జాదారుల అక్రమాలపై ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ.. న్యాయ పోరాటానికి సిద్ధపడ్డారు. ప్రభుత్వ ఆస్తులు రక్షించబడాలంటే తక్షణం ఇనప కంచ ఏర్పాటు చేయాలని స్థానిక పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష కు ఆయన లేఖ రాశారు. ఇంత వరకు దువ్వాడ శ్రీధర్ (బాబా) బహిరంగంగా ఎమ్మెల్యేకు రాసిన లేఖ పై ఆమె నుంచి ఎటువంటి సమాధానం లేకపోవడం విచిత్రంగా ఉంది. ఇలా జీవిత ప్రజా సమస్యలపై క్షేత్రస్థాయి నుంచి ప్రజా సమస్యలను గుర్తించి రాజీలేని పోరాటం దువ్వాడ శ్రీధర్ కొనసాగిస్తున్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే పలాస రాజకీయాలలో ఒక బలమైన ప్రత్యామ్నాయ నాయకుడిగా దువ్వాడ శ్రీధర్ ఎదిగారనే చెప్పవచ్చు. ఇంకోపక్క సొంత సామాజిక వర్గమైన కళింగులు ఆయనకు బహిరంగంగానే మద్దతు ప్రకటిస్తున్నారు. అలాగే అన్ని సామాజిక వర్గాల మద్దతును వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడమే కాకుండా, పలాస నియోజకవర్గంలో జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలు ప్రశ్నించడమే కాక, పలాస కు చేయవలసిన అభివృద్ధి కార్యక్రమాలపై కూడా ఆయన కొనసాగిస్తున్న రాజీలేని పోరాటానికి మంచి మద్దతు లభిస్తుంది. భవిష్యత్తులో ప్రజలకు భరోసా తో పాటు, నమ్మకమైన నాయకత్వం కలిగిన దువ్వాడ శ్రీధర్ పలాస అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేయాలంటూ.. ప్రజా సంఘాలతో పాటు వివిధ వర్గాలకు చెందిన మేధావులు, వ్యాపారులు, కార్మిక సంఘాలు, విద్యావేత్తలు, ఉద్యోగ సంఘాలు ఆయనపై ఒత్తిడి చేయడం విశేషం. మరి వచ్చే ఎన్నికల నాటికి దువ్వాడ శ్రీధర్ ఏ రాజకీయ పార్టీ తరపున పోటీ చేయడానికి నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాలి.పలాస నియోజకవర్గంలో చర్చనీయంశంగా మారింది.

ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు
స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆశీస్సులు

నర్సీపట్నం , ఏప్రిల్ 16 (మనసులో మాట) : నిన్న విడుదలైన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో నర్సీపట్నంలో ఉత్తమ ర్యాంకులు సాధించిన వివిధ కళాశాలల విద్యార్థినీ విద్యార్థులు గురువారం క్యాంపు కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఆశీర్వదించి, భవిష్యత్తులో మరింత ఉన్నత చదువులు అభ్యసించి జీవితంలో ఉన్నతంగా స్థిరపడాలని ఆకాంక్షించారు. ఇంతటి అద్భుతమైన ఫలితాలు సాధిం చడానికి కృషి చేసిన ప్రగతి, మేధస్వి మరి యు రిషి తదితర జూనియర్ కళాశాలల కరస్పాం డెంట్లు, డైరెక్టర్లు మరియు అధ్యాపక బృందా లను చింత కాయల అయ్యన్న పాత్రు డు ప్రత్యేకంగా అభినందించారు. ఈ ఫలితాల లో స్థానిక కళాశాలల విద్యా ర్థులు టౌన్ మరియు జిల్లా స్థాయిలో అత్యధిక మార్కులు సాధించి సత్తా చాటారు. ముఖ్యంగా ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో రిషి జూనియర్ కళాశాలకు చెందిన వి. ఈశ్వర్ 1000కి 990 మార్కులు, ప్రగతి కళాశాలకు చెందిన వి. భారతి 989 మార్కులు, సున్నం శ్రీ చందన 986 మార్కులు సాధిం చి అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. బైపీసీ ద్వితీయ సంవత్సరంలో రిషి కళాశాలకు చెందినవి. తేజస్విని 985 మార్కులు సాధించారు. అలాగే ప్రథమ సంవత్సర ఫలితాల్లో మేధస్వి జూనియర్ కళాశాలకు చెందిన భార్గవి 465 మార్కులతో మొదటి స్థానంలో నిలవగా, ప్రగతి కళాశా లకు చెందిన బి. మైథిలి 464 మా ర్కులు సాధించి అద్భుత ప్రతిభ కనబ రిచారు. విద్యార్థుల అద్భుత విజ యాలపై శ్రీ ప్రగతి జూనియర్ కళా శాల కరస్పాండెంట్ సత్తిబాబు , డైరెక్టర్ ఏ. బాబ్జి , శ్రీ మేధస్వి కళా శాల యాజమాన్యం శ్రీ గోపాల కృష్ణ , మూర్తి తదితరులు హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థులను సత్కరించారు.

గిరిజనుల పండించిన జీడి
పిక్కలకు మద్దతు ధర కిలో 200 గా ప్రకటించాలి

జియ్యమ్మవలస , ఏప్రిల్ 16 (మనసులో మాట) : గిరిజనులు సేకరించిన జీడి పిక్కలు అతి తక్కువ రేటుకు కిలో 60 రూపాయల నుండి 120 రూపాయలు వరకు మధ్య దళారుల దోచుకుంటున్నారని ప్రభుత్వమే కిలో 200 గా మద్దతు ధర ప్రకటించాలని గిరిజన సంఘ నాయకులు సాంబమూర్తి డిమాండ్ చేసారు. గురువారం కొమరాడ లో మాట్లాడుతూ గిరిజనులు దళారుల చేతిలో మోసపోతున్నారని తెలిసినా జీసీసీ, ఐ టి డి ఏ అధికారులు కానీ ఎవరు కూడా చూచి చూడనట్లు గా ఉంటున్నారే తప్పా ప్రభుత్వానికి తెలియజేయడం లేదన్నారు.

గతంలో సిపిఎం పార్టీ గిరిజన సంఘం ఆందోళన నేపథ్యంలో పార్వతీపురంలో జీడి పరిశ్రమ గత సంవత్సరం ఏర్పాటు ఏర్పాటు చేసి కిలో 180 వరకు కొను గోలు చేసి నేపథ్యంలో ఈ ఏడాది నేటికీ ఒక్క పిక్క కూడా కొనుగోలు చేయని పరిస్థితి ఉందన్నారు. ఇప్పటికైనా అధికారులు పాలకులు స్పందించాలని కోరారు. ఇలానే నిర్లక్ష్యం వహిస్తే రాబోయే రోజుల్లో మన్యం జిల్లా పరిధిలో గల 8 మండలాల్లో 68000 ఎకరాలు జీడి పండించిన రైతుల అందరితో కలిసి పార్వతిపురం మన్యం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తామని ఈ సందర్భంగా ప్రకటించారు.

రాష్ట్రానికి వరం అయిన కొల్లేరును అనైతిక చర్యలతో
రాష్ట్రానికి శాపంగా మార్చకండి

- ఉన్నత న్యాయ స్థానాల తీర్పులను గౌరవించి కొల్లేరు సరస్సును రక్షించండి
- మన రాష్ట్ర చారిత్రక సాంస్కృతిక పర్యావరణ సంపద అయిన కొల్లేరు సంరక్షణకు ప్రభుత్వాలపై తీవ్ర ఒత్తిడి తీసుకు రండి
- జల బిరాదరి నేషనల్ కన్వీనర్ బొలిశెట్టి సత్యనారాయణ ఆవేదన

విశాఖ , ఎంవిపి కాలని , ఏప్రిల్ 16 (మనసులో మాట) : మన రాష్ట్రానికి 'వరం' అని పిలుచుకుంటున్న కొల్లేరు సరస్సును ప్రభుత్వాలు తమ అనైతిక చర్యలతో రాష్ట్రానికి శాపంగా మార్చకండని ప్రముఖ పర్యావరణ వేత్త, జర బిరాదరి నేషనల్ కన్వీనర్ బొలిశెట్టి సత్యనారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన గురువారం నగరంలోని ఒక హోటల్లో మీడియా సమావేశం ఏర్పాటు చేసి రాష్ట్రానికి వరం లాంటి కొల్లేరు ప్రభుత్వాల అనైతిక చర్యలతో రాష్ట్రానికి శాపంగా మారిన కొల్లేరు ప్రస్తుత దయనీయ స్థితిని చాలా ఆవేదనతో తగిన సాక్షాధారాలతో వివరించారు. ఆయన మాట్లాడుతూ జీవ సరస్సు కొల్లేరు మన కళ్ల ముందే మరణిస్తోందని ఇది కేవలం ఒక నీటి కుంట కాదని ప్రపంచం గుర్తించిన ఒక అపురూపమైన రామ్సర్ సైటని అన్నారు. కానీ, ఈ రోజున ఈ సరస్సు రాజకీయ స్వార్థానికి, అక్రమ ఆక్రమణలకు బలైపోయి మూగ రోదన రోదిస్తోందన్నారు. 2006లో సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు జరిగిన 'ఆపరేషన్ కొల్లేరు' ద్వారా సుమారు 43,724 ఎకరాల్లో అక్రమ చెరువులను తొలగించారు. ఆ ఫలితం 2009 నాటి మ్యాపుల్లో స్పష్టంగా కనిపించి ఈ జీవ సరస్సు మళ్లీ ఊపిరి పోసుకున్నట్లుగా నిలిచిందన్నారు. అయితే ఆ విజయం ఎంతో కాలం నిలవలేదనారు. ప్రభుత్వ అఫిడవిట్ ప్రకారమే, 2007 నుండి 2023 వరకు ఏకంగా 17,771 ఎకరాలు మళ్లీ ఆక్రమణలకు గురయ్యా యన్నారు. పర్యావరణ పరిరక్షణ గురించి నిత్యం మాట్లాడే రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ పర్యావరణ శాఖ మంత్రిగా ఉన్న ఈ కూటమి ప్రభుత్వంలో కూడా కొల్లేరు విధ్వంసం ఆగకపోవడం అత్యంత దురదృష్టకర మన్నారు. ప్రస్తుతం సేకరించిన గూగుల్ మ్యాప్ ప్రకారం ప్రస్తుత కూటమి ప్రభుత్వ హయాంలో కొల్లేరు విధ్వంసం జోరందు కోవడం పర్యావరణ ప్రేమికులను తీవ్రంగా కలచి వేస్తోందన్నారు. ప్రభుత్వాలు అంతర్జాతీయం గా 'రామ్సర్ కన్వెన్షన్'కు ఇచ్చిన మాట ఏమైందని ప్రశ్నించారు. మన ప్రభుత్వాలు మన భవిష్యత్ తరాలకు ఇచ్చేది విషపూరితమైన నీరు, విషపూరితమైన గాలి, విషపూరితమైన జల సంపద యేనా అని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర పర్యావరణ శాఖ మంత్రి ఈ కొత్త ఆక్ర మణలపై ప్రత్యేక దృష్టి సారించి, తక్షణమే వాటిని తొలగించాలని, సుప్రీంకోర్టు తీర్పును గౌరవించాలని తాను బహిరంగం గా విజ్ఞప్తి చేస్తున్నా నన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ఉల్లంఘన గర్హనీయం 2006లో సుప్రీంకోర్టు ఆదేశించిన ప్రక్షాళన తర్వాత కూడా ఆక్రమణలు కొనసాగడం అత్యున్నత న్యాయస్థానాన్ని ధిక్కరించడమే అవుతుందన్నారు. గత 16 ఏళ్లలో 17,771 ఎకరాలు ఆక్రమించబడ్డాయని ప్రభుత్వమే చీ+కి గ్రాజఖీ అఫిడవిట్ ద్వారా అంగీకరించిందన్నారు.వాస్తవానికి 20 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో 65,000 ఎకరాలు, 20 ఏళ్ల టిడిపి పాలనలో 60 వేల ఎకరాలు: ఐదేళ్ల వైసీపీ పాలనలో 30 వేల ఎకరాలు; రెండేళ్ల కూటమి పాలనలో 6 వేలు ఎకరాలు మొత్తం 1,61,000 ఎకరాలకు పైగా కొల్లేరు గర్భం కబ్జాకు గురయ్యిందని సాటిలైట్ మ్యాపులు చెబుతున్నా యన్నారు. ప్రస్తుత ప్రభుత్వ హయాంలో కూడా దాదాపు 11 ప్రధాన ప్రాంతాల్లో కొత్తగా ఆక్రమణలు జరిగాయిని గూగుల్ మ్యాపులో ఎర్రటి చుక్కల గుర్తుల ద్వారా తెలుస్తోందన్నారు. రాష్ట్ర పర్యావరణ మంత్రికి విజ్ఞప్తి పర్యా వరణ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ కి ఈ అక్రమ చెరువుల విస్తరణ పై తక్ష ణమే విచారణ జరిపించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నా మన్నారు. సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీకి నివేదిక కొల్లేరు వైల్డ్ లైఫ్ శాంక్చురీలో జరుగుతున్న తాజా ఆక్రమణల (2024-2026) నివేదిక మరియు సుప్రీంకోర్టు ఆదేశాల అమలుపై సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీకి అన్ని ఆధారాలతో విజ్ఞాపన పత్రం అందించా మన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వ హయాంలో 11 కొత్త ప్రధాన ఆక్రమణ ప్రాంతాలను శాటిలైట్ మ్యాపింగ్ ద్వారా గుర్తించాలన్నారు. ప్రభుత్వం తన అధికారిక అఫిడవిట్లోనే 17,771.18 ఎకరాల భూమి పునరాక్రమణకు గురైందని అంగీకరిం చిందన్నారు. కానీ వాస్తవానికి ఆక్రమణలు ఇంకా ఎక్కువగానే ఉండొచ్చన్నారు. తక్షణ చర్యలకు డిమాండ్ చేస్తున్నాం ..ఈ నెల 20వ తేదీన జరగ నున్న సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీ మీటింగ్లో ఈ తాజా ఆక్రమణలను రెడ్ జోన్లు గా గుర్తించి వాటిని తక్షణమే తొలగించేలా రాష్ట్ర ప్రభుత్వానికి కఠినమైన ఆదేశాలు జారీ చేయాలని పర్యావరణ వేత్తలంతా ముక్త కంఠంతో కోరుతున్నా రన్నారు.

ముగ్గురు చిన్నారుల మృతి చాలా బాధాకరం..
ఆర్థిక సహాయం చేసి,పరామర్శించిన అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం

పెదబయలు, ఏప్రిల్ 16 (మనసులో మాట) : అరకు నియోజకవర్గం,పెదబయల మండలం,సీకరి గ్రామపంచాయతీ,పన్నెడ గ్రామానికి చెందిన ముగ్గురు చిన్నారులు ఇటీవలే గ్రామ సమీపంలో ఉన్న మత్స్యగడ్డకు ఈతకు వెళ్లి మృతి చెందిన విషయం విధితమే.ఆయా సందర్భంలో స్థానిక అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం నియోజకవర్గంలో అందుబాటు లేనందున నేడు మండల వైసీపీ నాయకులతో కలిసి ఆయా గ్రామానికి చేరుకొని సంబంధిత చిన్నారుల తల్లిదండ్రులను పరామర్శించి,తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం మాట్లాడుతూ..ఎంతో భవిష్యత్తు ఉన్న చిన్నారులు మృతి చెందడం,చాలా బాధాకరమని అన్నారు. అనంతరం అందుబాటులో ఉన్న రెండు కుటుంబ సభ్యులకు చెరో 4000,మొత్తం 8 వేల రూపాయలు ఆర్థిక సాయంతో పాటు,ఒక్కో కుటుంబానికి 2 రైస్ బ్యాగులను అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వైసీపీ పెదబయలు మండల పార్టీ అధ్యక్షుడు మజ్జి చంద్రు బాబు,వైసీపీ

అరకు నియోజకవర్గం గ్రీవెన్స్ సెల్ అధ్యక్షుడు సందడి కొండబాబు,సీకరి గ్రామపంచాయతీ తాజా మాజీ సర్పంచ్ గుల్లెల కృష్ణారావు,సీకరి గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ సన్యాసి,రూడకోట గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ పండ సుబ్రహ్మణ్యం,ఎంపీటీసీ సభ్యులు వంతల ఆనందరావు మండల నాయకులు జంబు పూర్ణయ్య,గోమ్మంగి సూర్యనారాయణ ,గల్లోంగి మల్లన్న,గల్లోంగి మోహన్ కుమార్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఫైజర్ ఫార్మాసి.ఎస్.ఆర్
నిధులతో మాత శిశు ఆరోగ్య కేంద్రం ప్రారంభం

ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మీ శ్రీనివాస్

వరవాడ , ఏప్రిల్ 16 (మనసులో మాట) : అనకాపల్లి జిల్లా పరవాడ మండలంలో మాతా శిశు ఆరోగ్య సేవలను మరింత బలోపేతం చేసే లక్ష్యంతో ఫైజర్ ఫార్మా సి.ఎస్.ఆర్ ద్వారా "మదర్ అండ్ చైల్డ్ హెల్త్ సెంటర్ (1000 డేస్ ప్రోగ్రామ్)" ప్రారంభోత్సవం శుక్రవారం ఘనంగా జరిగింది. పరవాడ గ్రామంలోని డి.ఎఫ్.వై జన సేవత్ క్లినిక్ లో ఏర్పాటు చేసిన ఈ కేంద్రాన్ని ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మీ శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. అతిథిగా విచ్చేసిన సైట్ హెడ్ కట్టా రవి చందర్ , కంపెనీ యాజమాన్యం దుశ్శాలువ సత్కరించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎంపీపీ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్య పరిరక్షణలో ఇలాంటి కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. గర్భధారణ సమయంలో సరైన వైద్య సేవలు, పోషకాహారం, సమయానుకూల పరీక్షలు ఎంతో ముఖ్యమని, ఈ కేంద్రం ద్వారా గ్రామ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి రావడం సంతోషకరమని తెలిపారు. ముఖ్యంగా "1000 రోజుల ప్రోగ్రామ్" అనేది తల్లి గర్భధారణ ప్రారంభం నుంచి చిన్నారి రెండేళ్లు పూర్తి అయ్యే వరకు అత్యంత కీలకమైన దశగా భావిస్తారని, ఈ కాలంలో సరైన ఆరోగ్య సంరక్షణ, పోషకాహారం, టీకాలు, వైద్య సలహాలు అందించడం ద్వారా తల్లి-బిడ్డ ఆరోగ్యం మెరుగుపడుతుందని ఆమె వివరించారు. ఇలాంటి కార్యక్రమాలు గ్రామీణ స్థాయిలో అమలు కావడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమం ప్రముఖ ఔషధ సంస్థ ఫైజర్ వారి కార్పొరేట్ సామాజిక బాధ్యత కార్యక్రమం కింద నిర్వహించబడగా, "డాక్టర్స్ ఫర్ యూ" సంస్థ ఆధ్వర్యంలో అమలు చేయబడుతోందని అన్నారు. ఈ మాతా--శిశు ఆరోగ్య కేంద్రం ద్వారా గర్భిణీ స్త్రీలకు ముందస్తు ప్రసవానంతర సేవలు, నవజాత శిశువులకు ప్రత్యేక సంరక్షణ, టీకాల మద్దతు, పోషకాహార సలహాలు, ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు అందించ బడతాయన్నారు. అనంతరం వైద్యులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మాతా--శిశు మరణాల రేటును తగ్గించడంలో ఇలాంటి కేంద్రాలు కీలకంగా మారుతాయని తెలిపారు. సమయానికి వైద్య పరీక్షలు, సరైన ఆహారం, టీకాలు తీసుకోవడం ద్వారా ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించి నివారించవచ్చని సూచించారు. కేంద్రం ప్రారంభంతో మండల ప్రజలకు, ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు మరియు చిన్నారులకు సమీపంలోనే నాణ్యమైన ఆరోగ్య సేవలు అందుబాటులోకి రావడం పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం గ్రామీణ ఆరోగ్య రంగంలో ఒక కొత్త దిశగా నిలుస్తుందని స్థానికులు అభిప్రాయపడ్డారు. చివరగా ఈ కేంద్రం విజయవంతంగా నడవడానికి ప్రజలు సహకరించాలని, అందరూ ఆరోగ్య సేవలను వినియోగించుకోవాలని నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమంలో ఫైజర్ హెల్త్‌కేర్ ఇండియా ప్రతినిధులు, తాజా మాజీ సర్పంచ్ సిరిపురపు అప్పల నాయుడు, వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రాము నాయుడు, పెద్ద చెరువు రైతు సంఘం అధ్యక్షులు రెడ్డి శ్రీనివాసరావు, వైద్య నిపుణులు, "డాక్టర్స్ ఫర్ యూ" సంస్థ ప్రతినిధులు, మహిళలు, గర్భిణులు, ఆశ వర్కర్లు, పి.హెచ్.సి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కనీస వేతనాల పెంపు కోసం నోయిడా కార్మికుల పోరాటానికి సిఐటీయు సంఘీభావం

అచ్యుతాపురం , ఏప్రిల్ 16 (మనసులో మాట) : కనీస వేతనాల పెంపు, కార్మిక హక్కుల పరిరక్షణ కోసం నోయిడా పరిసర ప్రాంతాల్లో జరుగుతున్న భారీ నమ్మెకు సిఐటీయు సంఘీభావం ప్రకటించింది. ఢిల్లీ ప్రాంతంలోని సుమారు 80 పరిశ్రమల్లో 45 వేలమంది కార్మికులు గత మూడు రోజులుగా సమ్మె కొనసాగిస్తున్న నేపథ్యంలో, అచ్యుతాపురంలో కార్మిక సంఘాలు నిరసన వ్యక్తం చేశాయి.

ఈ సందర్భంగా సిఐటీయు జిల్లా కార్యదర్శి ఆర్. రాము, మండల కన్వీనర్ కె. సోమునాయుడు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను దెబ్బతీసే విధంగా లేబర్ కోడ్స్ అమలు చేస్తున్నదని విమర్శించారు. కార్మికులు

పోరాడి సాధించుకున్న చట్టాలను బలహీనపరుస్తూ కార్పొరేట్ ప్రయోజనాలకు అనుకూలంగా మార్పులు చేస్తున్నారని ఆరోపించారు. వేతనాల పెంపు, పని ప్రదేశాల్లో భద్రత, అక్రమ తొలగింపుల నిలుపుదల, ఎనిమిది గంటల పని విధానం అమలు వంటి న్యాయమైన డిమాండ్లతో కార్మికులు శాంతియుతంగా ఆందోళన చేస్తున్నప్పటికీ, ఉత్తరప్రదేశ్, హర్యాన రాష్ట్ర ప్రభుత్వాలు నిర్బంధ చర్యలకు దిగుతున్నాయని తెలిపారు.

ఇప్పటికే 300 మందికి పైగా కార్మికులను అరెస్ట్ చేసి, వారి వివరాలు వెల్లడించకపోవడం ఆందోళన కలిగిస్తోందన్నారు. రోజుకు 10 గంటలు పనిచేసినా కనీస వేతనం కూడా అందడం లేదని కార్మికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ సమస్యల పరిష్కారం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే కార్మిక సంఘాలతో చర్చలు జరిపి డిమాండ్లు తీర్చాలని సిఐటీయు డిమాండ్ చేసింది. రానున్న ఏప్రిల్ 17 నుండి 19 వరకు నంద్యాలలో జరగనున్న సిఐటీయు రాష్ట్ర మహాసభల్లో కార్మిక సమస్యలపై విస్తృత చర్చించి భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటీయు జిల్లా కమిటీ సభ్యులు రాజన్న, సత్తిబాబు, ఆటో యూనియన్ నాయకులు కర్రి నాయుడు, డి.రాజశేఖర్, ఆర్.ఓనుముల నాయుడు, శివతో పాటు ఎస్ఈజెడ్, ముఠా కార్మికులు పాల్గొన్నారు.

ఘనంగా గంధం అమావాస్య పండగ

యలమంచిలి టౌన్, , ఏప్రిల్ 16 (మనసులో మాట) : మండలంలోని పేట బయ్యవరం గ్రామంలో గంధం అమావాస్య పురస్కరించుకొని గురువారం నాడు శ్రీ నూకాలమ్మతల్లి అమ్మవారి పండగ ఘనంగా నిర్వహించారు. మధ్యాహ్నం సుంకర వీధి వారి ఆధ్వర్యంలో భారీ అన్నసంతరణ కార్యక్రమం నిర్వహించి, అందంగా అమ్మవారి గుడికి పువ్వుల అలంకరణ భక్తులను ఆకట్టుకుంది. నైట్ డాన్స్ బేబీ డాన్స్ కార్యక్రమం కోలాహలంగా జరిగాయి. డాన్స్ బేబీ డాన్స్ శ్రీ నూకంబిక యూత్" శ్రీ పటాలమ్మ తల్లి యూత్"డీసెంట్ యూత్ వారి ఆధ్వర్యంలో డాన్స్ బేబీ ప్రోగ్రాం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ గొన్నాబత్తుల నాగేశ్వరరావు (శేషు), మాజీ సర్పంచ్ గంజి శ్రీనివాసరావు, గ్రామ శాఖ అధ్యక్షుడు గంజి రాము, నానాజీ, చంద్రగిరి నాని, సుంకర శ్రీనివాసరావు, డి రామస్వామి, ఎస్ కొండబాబు, నాని, జి గౌరీ శంకర్, కూటమి నాయకులు, బయ్యవరం గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, యువకులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో ప్రభుత్వాలు మారుతున్నాయి

కానీ మా బ్రతుకులు మాత్రం మారటం లేదు

సంచార జాతుల కులాల్లో ఒకటైన దాసరి కులస్తుల ఆవేదన

శృంగవరపుకోట, ఏప్రిల్ 16 (మనసులో మాట) : రాష్ట్రంలో ప్రభుత్వాలు మారుతున్నాయి పాలకులు మారుతున్నారు మరి మా బతుకులు మారటం లేదు బీసీ జాబితాలోని ఎంబీసీలుగా పిలవబడు మోస్ట్ బ్యాక్వర్డ్ క్లాసెస్ అత్యంత వెనుకబడిన సంచార కులాలుగా ప్రభుత్వ రికార్డులలో నమోదు చేసి ఉన్నప్పటికీ కేంద్ర సామాజిక న్యాయశాఖ వారు జూన్ 2024 సంవత్సరమున సంచార కులాలకు ణచీ కుల ధ్రువీకరణ పత్రం మంజూరు చేయమని రాష్ట్ర చీఫ్ సెక్రటరీ వారికి ఆదేశాలు ఇచ్చి ఉన్నప్పటికీ నేటికీ డిఎన్టి సర్టిఫికెట్ (డి నోటిఫైడ్ ట్రైబ్స్) రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయక కేంద్ర ప్రభుత్వం మా సంచార కులాల వారికి ప్రత్యేకంగా ప్రవేశపెట్టిన "సీడ్" పథకాలు పొందలేకున్నామని మా హక్కులు కోల్పోతున్నామని, గడిచిన 20 నెలలుగా మాకు కేంద్ర సామాజిక న్యాయశాఖ ఆదేశాల అనుసరించి BC-DNT కుల ధ్రువీకరణ పత్రం మంజూరు చేయమని ప్రభుత్వ అధికారులకు, ప్రజాప్రతినిధులకు మరియు మంత్రులకు మా సమస్య తెలియజేసి పలు డిమాండ్స్ అమలు చేయమని వినతి పత్రములు అందజేసి ఉన్నాం.... రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ వర్గాలకు ఉమ్మడిగా ఒకే కమీషన్ పరిధిలో ఉన్న దాన్ని గత ప్రభుత్వం ఎస్సీ వర్గానికి చెందిన కులాల కి ఎస్టీ వర్గానికి చెందిన కులాలకి వేరువేరుగా కమిషన్ ఏర్పాటు చేసినారు. బీసీ జాబితాలోని అత్యంత వెనుకబడిన సంచార కులాలకు చెందిన మాకు ప్రత్యేకమైన ణచీ కమిషన్ ఏర్పాటు చేయవలసిందిగా విన్నవించుకుంటున్నాం.. ఇటీవల అమరావతి రాజధానిగా ప్రత్యేకంగా అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేసి అసెంబ్లీలో తీర్మానం చేసి బిల్లును కేంద్రానికి పంపించి ఒక వారం లోపలే అమరావతి రాజధానిగా చట్టబద్ధత సాధించిన ఘనత రాష్ట్ర కూటమి ప్రభుత్వానికి దక్కుతుంది.. OBC వర్గీకరణ ద్వారా రిజర్వేషన్ కల్పించుటకు 2017వ సంవత్సరమున నియమించబడిన జస్టిస్ రోహిణి కమిషన్ రిజర్వేషన్ సంబంధించిన అంశాలపై అధ్యయనం చేసిన కమిషన్ 2024 సంవత్సరం జూలై 31వ తేదీన నివేదిక రాష్ట్రపతికి అందజేసి ఉన్నారు..

కేంద్రంలో OBC వర్గీకరణ ద్వారా మా వర్గాలకు చెందిన సంచార కులాల వారికి 10 శాతం రిజర్వేషన్ కల్పించు విధముగా ఓబీసీ వర్గీకరణ కొరకు మద్దతు తెలుపుతూ అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించవలసిందిగా మనవి.... ఆగస్టు 31వ తేదీన "సంచారజాతుల విముక్తి దినోత్సవం" కార్యక్రమం ప్రభుత్వ గుర్తింపుతో ఆనాటి స్వాతం త్రోద్యమం లో సంచార కులాలకు చెందిన స్వతంత్ర సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమం గా నిర్వహించవలసిందిగా మనవి.. సుదీర్ఘ కాలముగా ముఖ్యమైన మా డిమాండ్స్ పరిష్కరించమని వినతి పత్రములు అందజేసి ఉన్నాము. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి ఆశయాలకు అనుగుణంగా మా వర్గాల వారికి సామాజిక న్యాయం కల్పిస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేయవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించుకుంటున్నామని సంచార జాతు ల్లో ఒకటైన దాసరి కులస్తులు తమ ఆవేదనను తెలియజేస్తున్నారు

విద్యార్థుల భవిష్యత్ ఉన్నత శిఖరాలకు చేరలంటే

ఉపాధ్యాయులు నిరంతరం శ్రమించాలి

ఇంటర్మీడియట్ ఫలితాలపై కళాశాలల ప్రిన్సిపాల్ లతో సమీక్ష : జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్

అనకాపల్లి ప్రతినిధి , ఏప్రిల్ 16 (మనసులో మాట) : విద్యార్థుల భవిష్యత్తు ఉన్నత శిఖరాలకు చేరాలంటే ఉపాధ్యాయులు నిరంతరం శ్రమించాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, ఫలితాలు తక్కువగా వచ్చిన సబ్జెక్టులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల ఫలితాల నేపథ్యంలో గురువారం ఉదయం కలక్టరేట్ సమావేశ మందిరంలో కస్తూరీభా గాంధీ బాలికల విద్యాలయాలు (కెజిబివి), మోడల్ స్కూల్స్ , సాంఘిక , గిరిజన, వెనుకబడిన తరగతుల, సంక్షేమ రెసిడెన్షియల్ కళాశాలలు, ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మంచి ఫలితాలు సాధించిన పాఠశాలలను అభినందించారు. తక్కువ ఉత్తీర్ణత నమోదైన కళాశాలల పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తూ, అందుకు గల కారణాలను అధికారులను అడిగి తెలుసు కున్నారు. జిల్లాలో నమోదైన ఉత్తీర్ణత శాతాన్ని గత ఏడాదితో పోల్చి చూశారు. ఫెయిల్ అయిన విద్యార్థుల కోసం త్వరలో జరగనున్న సప్లిమెంటరీ పరీక్షల దృష్ట్యా ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. పరీక్షల్లో ఆశించిన ఫలితాలు సాధించని విద్యార్థులు ఒత్తిడికి లోనవ్వకుండా, వారికి మానసిక, మనో ధైర్యాన్ని ఇచ్చేందుకు కౌన్సెలింగ్ సెషన్లు ఏర్పాటు చేయాలని సూచించారు.రాబోయే విద్యా సంవత్సరంలో ప్రభుత్వ కళాశాలల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలని, 100 శాతం ఉత్తీర్ణత లక్ష్యంగా పని చేయాలని ఉపాధ్యాయులు, ప్రధానో పాధ్యాయులు, అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి జి. అప్పారావునాయుడు, ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారులు వినోద్ బాబు, జిల్లా సాంఘిక , గిరిజన, వెనుకబడిన తరగతుల, సంక్షేమ శాఖ అధికారులు, వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్, సంబంధిత అదికారులు తదితరులు పాల్గొన్నారు.

విద్యాసంస్థలకు సమీపంలో పొగాకు ఉత్పత్తులను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు

విజయనగరం జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్

విజయనగరం , ఏప్రిల్ 16 (మనసులో మాట) : జిల్లాలో విద్యాసంస్థలకు సమీపంలోని పాన్ షాపులు, కిరాణా షాపుల్లో సిగరెట్స్, నిషేధిత ఖైనీ, గుట్కాలు, మత్తు కలిగించే ఇతర పొగాకు వస్తువులను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ హెచ్చరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ మాట్లాడుతూ – 'ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్' పేరుతో స్థానిక పోలీసులు, ఈగల్, ఎస్టీ పోలీసులు సంయుక్తంగా విద్యాసంస్థలకు 100మీటర్ల పరిధిలో పాన్ షాపులు, కిరణా షాపుల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని ఆదేశించామన్నారు. ఇందులో భాగంగా జిల్లా వ్యాప్తం గా విద్యాసంస్థలకు సమీపంలోని పాన్ షాపులు, కిరాణ షాపుల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టామన్నారు. ఈ ప్రత్యేక డ్రైవులో భాగంగా విద్యాసంస్థలకు 100మీటర్ల పరిధిలో పొగాకు ఉత్పత్తులను విక్రయించిన 347మంది వ్యాపారులపై కోట్పా చట్టం (ది సిగరెట్స్ అండ్ అదర్ టొబాకో ప్రొడక్ట్స్) 2003 చట్టం) ప్రకారం కేసులు నమోదు చేసి, వారికి రూ.52,250/–లను జరిమానాగా విధించామన్నారు. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా పొగాకు ఉత్పత్తులు వలన కలిగే అనర్థాలను తగ్గించేందుకు, విక్రయాలు, ప్రచారం, బహిరంగ ప్రదేశాల్లో ధూమపానంను నియంత్రిం చుటకు కోట్పా చట్టంను 2003లో భారత ప్రభుత్వం అమలులోకి తీసుకొని వచ్చిందన్నారు. విద్యాలయా లకు దగ్గరలో ఉన్న పాన్ షాపులు, కిరాణ షాపుల్లో పొగాకు ఉత్పత్తులను విక్రయించడం వలన విద్యా ర్థులు వీటిని వినియోగించేందుకు అలవాటుపడి, చెడు మార్గంలో ప్రయాణించే అవకాశం ఉందన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని పొగాకు ఉత్పత్తులను విక్రయించకుండా చర్యలు చేపట్టేందుకు వ్యాపారులు స్వచ్ఛందంగా ముందుకు రావాలని, పొగాకు ఉత్పత్తుల విక్రయాలకు స్వస్తి పలకాలని జిల్లా ఎస్పీ కోరారు. ఈ తరహా దాడులు భవిష్యత్తులో మరింత విస్తృతం చేస్తామని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ స్పష్టం చేసారు. జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీసు స్టేషను పరిధిలో చేపట్టిన ప్రత్యేక డ్రైవ్ లో సంబంధిత సిఐలు, ఎస్ఐలు పాల్గొనగా, సంబంధిత డిఎస్పీలు ఈ స్పెషల్ డ్రైవును పర్యవేక్షించారు.

ప్రతి సమస్యను పరిష్కరిద్దాం కిలగాడ హై స్కూలుకు పూర్వ వైభవం తీసుకొద్దాం

- ఆ పాఠశాల శత వసంతాల వేడుకల్లో జడ్పీ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర

పెదబయలు , ఏప్రిల్ 16 (మనసులో మాట) : కిలగాడ ప్రభుత్వ హైస్కూల్ కు పూర్వ వైభవం తీసుకొచ్చే బాధ్యతను తాను తీసుకుంటానని అన్ని సమస్యలను దశలవారీగా పరిష్కరించుకుంటూ ముందుకు వెళ్దామని ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్తు చైర్ పర్సన్ శ్రీమతి జల్లిపల్లి సుభద్ర లి పేర్కొన్నారు. ముంచంగిపుట్టు మండలం కిలగాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల శతవసంతాల వేడుకలు మూడు రోజులు పాటు నిర్వహించనున్నారు. తొలి రోజు ఈరోజు లిసుభద్ర – మూర్తి దంపతులు ముఖ్య తిథులుగా పాల్గొన్నారు. అంగరంగ వైభవంగా చేస్తున్న ఈ వేడుకల్లో సుభద్ర– మూర్తి దంపతులకు ఘన స్వాగతం లభించింది. ముందుగా సరస్వతి మాత, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం పూర్వ విద్యార్థులతో కలిసి దింసా నృత్యం చేశారు. ఈ సందర్భంగా సుభద్ర – మూర్తి దంపతులను శతవసంతాల వేడుకల నిర్వహణ కమిటీ, పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జెడ్పి చైర్ పర్సన్ లిశ్రీమతి జల్లిపల్లి సుభద్ర లి మాట్లాడుతూ కిలగాడ తనకు మెట్టినూరని ఈ గ్రామం అంటే తనకి ఎనలేని ప్రేమ అభిమానాలు ఉంటాయని పేర్కొన్నారు. తన మామ లిజల్లిపల్లి కుళ్లయ్యప్ప లి సుదీర్ఘ కాలం పాటు ఆ స్కూల్లో వార్డెన్ గా సేవలందించిన విషయాన్ని గుర్తు చేశారు. తన కుటుంబానికి ఆ గ్రామంతో విడదీయలేని అనుబంధం తన మామయ్య ద్వారా ఏర్పడిందని చెప్పుకొచ్చారు. ఈ పాఠశాల ఎంతోమంది మేధావులను తయారు చేసిందని ఈ పాఠశాల నుంచి వెళ్లిన చాలామంది ఈరోజు వివిధ డిపార్ట్మెంట్లో ఉన్నత స్థాయిలో ఉన్నారని వారందరికీ తన మామ లికుళ్లయ్యప్ప లి వార్డెన్ గా సేవలందించిన విషయాన్ని గుర్తు చేస్తూ పదవులతో రాజకీయాలతో సంబంధం లేకుండా గ్రామంలోనైనా పాఠశాల లోనైనా సమస్యల పరిష్కారానికి తాను ఎప్పుడూ ముందు ఉంటానని చెప్పారు. పాఠశాలలో ప్రహరీ లేదన్న విషయం ఇప్పటివరకు తన దృష్టికి రాలేదన్నారు. పాఠశాల అభివృద్ధి విషయంలో ఇకనుంచి తాను ప్రత్యేక దృష్టి సారిస్తానని చెప్పారు. పాఠశాలకు ఇదివరకు ఉన్న హాస్టల్ ని మళ్ళీ తీసుకొచ్చే బాధ్యతను తాను తీసుకుంటానని ఈ విషయంలో ఉన్నతాధికారులతో మాట్లాడతానని పేర్కొన్నారు. ఉమ్మడి విశాఖ జిల్లాలో అల్లూరి జిల్లా ఉన్నప్పుడే ఈ పాఠశాల హాస్టల్ గురించి అప్పటి కలెక్టర్ తో ప్రత్యేకంగా చర్చించానని, ఇప్పుడు బీసీ హాస్టల్స్ వస్తున్నాయని గిరిజన ప్రాంతంలో బీసీలు ఎవరూ ఉండరు కాబట్టి పీఎం జన్ మన్ లో భాగంగా ఇక్కడ హాస్టల్ ను ఏర్పాటు చేసే బాధ్యత తీసుకుంటాను అన్నారు. నేగ్స్ లో భాగంగా ప్రహరీ నిర్మాణానికి, ఇతర ఇతర పాఠశాలలో మౌలిక వసతులు కల్పనకు ప్రత్యేక దృష్టి సారిస్తానని చెప్పారు.

వాట్సాప్ గవర్నెన్స్‌ను ప్రజలకు చేరువచేయాలి : కలెక్టర్ రాంసుందర్ రెడ్డి

విజయనగరం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 16 : వాట్సాప్ గవర్నెన్స్‌పై విస్తృత ప్రచారం చేయడం ద్వారా, ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత చేరువ చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి ఆదేశించారు. స్వీయ గణనపై ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. బొండపల్లి మండలంలో గురువారం జిల్లా కలెక్టర్ విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలను, ప్రభుత్వ సంస్థలను తనిఖీ చేశారు.ముందుగా మండల పరిషత్ కార్యాలయంలో జరుగుతున్న జనగణన శిక్షణ తరగతులను పరిశీలించిన కలెక్టర్, డేటా సేకరణలో ఖచ్చితత్వం అత్యంత కీలకమని పేర్కొన్నారు. ప్రతి ఇంటి సమాచారాన్ని సమగ్రంగా నమోదు చేయాలని, ముఖ్యంగా 'స్వీయ గణన' (సెల్ఫ్ ఎన్యూమరేషన్) వినియోగంపై ప్రజలకు దిశానిర్దేశం చేస్తూ విస్తృత ప్రచారం కల్పించాలని అధికారులను ఆదేశించారు. జనగణన గణాంకాలు భవిష్యత్తు ప్రణాళికలకు పునాది వంటివని, సిబ్బంది అంకితభావంతో విధులు నిర్వహించాలని సూచించారు. వివిధ ప్రశ్నల ద్వారా గణనకు సంబంధించి ఎన్యూమరేటర్ల అవగాహనను తనిఖీ చేశారు. ఒక్క ఇంటిని కూడా వదలడానికి వీల్లేదని, శతశాతం వివరాలను నమోదు చేయాలని సూచించారు. మొత్తం 33 ప్రశ్నల వివరాలను నమోదు చేయాలని చెప్పారు.అనంతరం గొల్లుపాలెం సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వాట్సాప్ గవర్నెన్స్‌పై ప్రజల్లో అవగాహన పెంచాలని ఆదేశించారు. దీనికి సంబంధించిన బోర్డులను ప్రజలందరికీ కనిపించేవిధంగా ఉంచాలని సూచించారు. రికార్డులను పరిశీలించారు. నేరుగా స్థానిక ప్రజలతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అదే గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించిన సమయంలో, పిల్లల హాజరు నమోదులో జాప్యం పట్ల కార్యకర్తపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తగిన చర్యలు తీసుకోవాలని ఐసిడిఎస్ ఉన్నతాధికారులను ఆదేశించారు. రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి, విధుల్లో నిర్లక్ష్యం వహించరాదని హెచ్చరించారు. మరుగుదొడ్లను పరిశీలించారు. పిల్లలతో ముచ్చటించారు. వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. పర్యటనలో భాగంగా దేవుపల్లి ఎంపీపీ ప్రాథమిక పాఠశాలను సందర్శించిన కలెక్టర్, పాఠశాలను, మధ్యాహ్న భోజన పథకం నిర్వహణను, వంటగదిని, పెరటితోటను, మరుగుదొడ్లను పరిశీలించారు. అక్కడ ఉపాధ్యాయుడు అల్లు శ్రీనివాసరావు అందిస్తున్న సేవలను ప్రత్యేకంగా కొనియాడారు. గూడెం గ్రామం నుండి పది మంది విద్యార్థులను స్వయంగా పాఠశాలకు తీసుకువస్తూ, వారికి హిందీ బోధిస్తూ అంకితభావంతో పనిచేస్తున్న తీరును ప్రశంసించారు.

క్రాప్ మిత్రకు ప్రమాదం..తీవ్ర గాయాలు

పరామర్శిస్తున్న రైతు అధ్యక్షులు మాతే.అప్పలకొండ

వాకుంపేట, ఏప్రిల్ 16 (మననులో మాట) : మండలం జి. తాడేపుట్టు పంచాయతీ గడుగుపల్లి గ్రామంలో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. స్వచ్ఛ రథం (రిక్షా)పై చెత్త సేకరణకు వెళ్తున్న క్రాప్ మిత్ర సిదారి లక్ష్మయ్య (45)ను వెనుక నుంచి వేగంగా వచ్చిన ద్విచక్ర వాహనం ఢీకొట్టింది. ఈ ఘటనలో లక్ష్మయ్య గాల్లోకి ఎగిరిపడి ఛాతిపై తీవ్ర గాయాలు పొందారు. గ్రామంలో ప్రతిరోజూ శుభ్రత కార్యక్రమాల్లో పాల్గొంటూ కుటుంబాన్ని పోషిస్తున్న లక్ష్మయ్యకు ఈ ప్రమాదం కలవరపరిచింది. ఘటన సమాచారం అందుకున్న టీడీపీ మండల తెలుగు రైతు అధ్యక్షుడు మతే అప్పలకొండ బాధితుడిని పరామర్శించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ప్రమాదం జరిగిన విధానాన్ని తెలుసుకుని బాధిత కుటుంబానికి సహాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది మరియు స్థానికులు పాల్గొన్నారు

పాఠశాలలో బినామీ ఉపాధ్యాయుడు

తండ్రికి బదులు విధులు నిర్వహిస్తున్న తనయుడు

అనంతగిరి , ఏప్రిల్ 16 (మననులో మాట) : అనంతగిరి మండలం పెద్ద బిడ్డ స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోగల ఒను కొండ ట్రైబల్ వెల్ఫేర్ ప్రాథమిక పాఠశాలలో బినామీ ఉపాధ్యాయుడు తండ్రికి బదులు విధులు నిర్వహిస్తున్న తనయుడు పెద్ద బిడ్డ స్కూల్ కాంప్లెక్స్ కి మారుమూల గ్రామంలో ఉన్న ఒనుకొండ పాఠశాలలో విద్యాశాఖ అధికారులు పర్యవేక్షణ లేకపోవడంతో జరిగిన తతంగం ఈ విద్యా సంవత్సరం 2025 నుండి 2026 విద్యా సంవత్సరము ముగింపు వరకు బినామీ ఉపాధ్యాయుడైన సిరిగం లచ్చన్న తనయుడు సిరగం ఈశ్వరరావు తో పాఠశాల నడిపిస్తున్న వైనం ఇది విద్యాశాఖ అధికారుల లోపమా స్కూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయుల లోపమా గిరిజన విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమా ఇటువంటి తరుణంలో విద్యార్థులకు మెరుగైన విద్యా ప్రమాణాలు నేర్పించి మంచి భవిష్యత్తు అందించవలసిన ఉపాధ్యాయులలో మార్పు లేకపోతే విద్యార్థుల భవిష్యత్తు మారినా కొంతమంది ఉపాధ్యాయులు పాఠశాల విధులకు దుమ్మ కొట్టిన రోజులు లేకపోలేదు ఇటువంటి ఉపాధ్యాయులను కొమ్ముకాస్తున్న అధికారులు వారి స్వలాభల కోసం వతస్సు పలుకుతున్నారన్న ఆవశ్యకత ఎంతైనా ఉంది పత్రికలో ప్రచురించిన కథనాల ప్రకారం విద్యాశాఖ అధికారులకు వివరణ కోరగా ప్రధానంగా పెద్ద బిడ్డ స్కూల్ కాంప్లెక్స్ లో పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయులు వారి లోపమే దీనికి నిదర్శనమని విద్యాశాఖ అధికారులు తెలిపారు

కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టండి

గాజువాక , ఏప్రిల్ 16 (మననులో మాట) : ప్రభుత్వ యాజమాన్యాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ఐక్య ఉద్యమాలతో త్రిప్పికొట్టండి అని స్టీల్ సిఐటియు ప్రధాన కార్యదర్శి జె అయోధ్యరామ్ పిలుపునిచ్చారు. నేడు గ్రేటర్ నోయిడాలో సమ్మె చేస్తున్న కార్మిక వర్గానికి సంఘీభావంగా దేశవ్యాప్తంగా సంఘీభావం తెలియజేయాలని పిలుపులో భాగంగా స్టీల్ సిఐటియు ఆధ్వర్యంలో ఉక్కునగరం సిఐటియు కార్యాలయం వద్ద సంఘీభావ నిరసన కార్యక్రమాన్ని చేశారు. ఈ సందర్భంగా జె అయోధ్య రామ్ మాట్లాడుతూ ప్రభుత్వ యాజమాన్యాలు లేబర్ కోడ్స్ పేరుతో కార్మిక వర్గాన్ని అణిచివేసి కార్పొరేట్ శక్తులకు బానిసలుగా చేస్తున్న కుట్రను నేడు గ్రేటర్ నోయిడా కార్మిక వర్గం ప్రశ్నిస్తోందని ఆయన వివరించారు. బ్రిటిష్ పాలనలో కార్మిక వర్గం ఐక్యంగా పోరాడి సాధించుకున్న కనీస వేతనం, పిఎఫ్, ఈఎస్ఐ, 8 గంటల పని వంటి హక్కులను లేబర్ కోడ్స్ పేరుతో కాలరాస్తున్నరని ఆయన తీవ్రంగా విమర్శించారు. వీటిని అమలు చేస్తామని ప్రకటించిన 8 రోజుల్లోనే కార్మిక వర్గం తమ వ్యతిరేకతను పెద్ద ఎత్తున తెలియజేస్తుందని ఆయన అన్నారు. నేడు ఆంధ్రప్రదేశ్లోనూ కార్మిక చట్టాలను అమలు చేయకుండా ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై తగిన కార్యాచరణను రేపటి నుంచి మూడు రోజులు పాటు జరిగే రాష్ట్ర సిఐటియు మహాసభలో నిర్ణయిస్తామని ఆయన వివరించారు. ఇప్పటికైనా ప్రభుత్వ యాజమాన్యాలు తమ విధానాలను మార్చుకోకుంటే తీవ్ర ప్రతిఘటన తప్పదని ఆయన హెచ్చరించారు. స్టీల్ సిఐటియు అధ్యక్షులు యు రామస్వామి మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్ లో కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర సిఐటియు మహాసభలో చర్చిస్తామని ఆయన అన్నారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అన్న నినాదంతో ఏర్పడిన విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ను ప్రభుత్వ రంగంలో కొనసాగించే విధంగా తమ ఉద్యమ కార్యాచరణను నిర్మిస్తామని ఆయన వివరించారు. ఉత్పత్తి వ్యయం పెరగడానికి ప్రధాన కారణమైన సొంత గనులు లేకపోవడం అన్న విషయం ప్రభుత్వాలకు తెలిసినా ఆ దిశగా చర్యలు తీసుకోలేదని ఆయన అన్నారు. స్టీల్ ప్లాంట్ రక్షణ, కార్మిక హక్కుల పరిరక్షణకు ఎల్లవేళలా సిఐటియు సిద్ధంగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. కనుక ఆ పోరాటాలకు కార్మిక వర్గం సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్టీల్ సిఐటియు మాజీ అధ్యక్షులు వైటి దాస్, నాయకులు పి శ్రీనివాసరాజు, బి అప్పారావు, జి పుల్లారావు, బి ఎన్ మధుసూదన్, డి ఎస్ వి ఎస్ శ్రీనివాస్, జగ్గారావు, వి డి వి పూర్ణచంద్రరావు, మొహిద్దిన్, రాజు తదితరులతో పాటు వివిధ విభాగాల అధ్యక్ష కార్యదర్శులు అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

నర్సీపట్నంలో స్వీయ గణన చేసుకున్న స్పీకర్ అయ్యన్నపాత్రుడు

నర్సీపట్నం , ఏప్రిల్ 16 (మననులో మాట) : భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జనగణన-2027 ప్రక్రియలో భాగంగా, ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు గురువారం నాడు నర్సీపట్నంలోని తన నివాసంలో స్వయంగా స్వీయ గణన (సెల్ఫ్ ఎన్యుమరేషన్) చేసుకున్నారు. దేశవ్యాప్తంగా నేటి నుండి (ఏప్రిల్ 16) ప్రారంభమైన ఇళ్ల జాబితా మరియు ఇళ్ల గణన తొలి విడత కార్యక్రమంలో భాగంగా, ఆయన అధికారిక వెబ్‌సైట్ ఓపెన్ చేసి తన కుటుంబ వివరాలను స్వయంగా ఆన్‌లైన్ ద్వారా నమోదు చేశారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఈ గణనలో పాల్గొని దేశాభివృద్ధికి సహకరించాలని పిలుపునిచ్చారు. ప్రజలే తమ వివరాలను స్వయంగా నమోదు చేసుకునేలా కేంద్ర ప్రభుత్వం కల్పించిన ఈ 'స్వీయ గణన' అద్భుతమైన అవకాశమని, దీనివల్ల సమయం ఆదా అవ్వడమే కాకుండా కచ్చితమైన వివరాలు నమోదవుతాయని ఆయన పేర్కొన్నారు. ఏప్రిల్ 16 నుండి 30వ తేదీ వరకు అందుబాటులో ఉండే ఈ డిజిటల్ విధానాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని, నమోదు పూర్తి చేసిన తర్వాత వచ్చే ఐడీ ని భద్రపరుచుకోవాలని సూచించారు. మే 1వ తేదీ నుండి ఎన్యుమరేటర్లు క్షేత్రస్థాయి పరిశీలనకు వస్తారని, ఆ సమయంలో ఈ ఐడీని వారికి చూపించాల్సి ఉంటుందని తెలిపారు. తప్పుడు సమాచారం నమోదు చేయకుండా, వాస్తవ వివరాలతో ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం ఆర్డీవో వి.వి. రమణ, తహసీల్దార్ రామారావు తదితరులు పాల్గొని స్వీయ గణన ప్రక్రియను పర్యవేక్షించారు.

ఇంటర్‌లో అధికమార్కులు సాధించిన విద్యార్థినిలకు సత్కారం

ఎన్. రాయవరం , ఏప్రిల్ 16 (మననులో మాట) : ఎన్.రాయవరం మండలం రేవుపోలవరం గ్రామానికి చెందిన విద్యార్థులు ఇంటర్మీడియట్ ఫలితాల్లో ప్రతిభ కనబర్చటంతో స్థానిక యువకుడు బంగారుచిట్టి అధ్వర్యం లో గురువారం అధిక మార్కులు సాధించిన విద్యార్థినిలను అభినందించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో గంపల రేణుక బైపీసీలో 984 మార్కులు సాధించగా, ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఎం.పీ.సీ విభా గంలో ధోని నందిని 459 మార్కులు సాధించి సత్తా చాటారు. ఈ సందర్భంగా రేవు పోలవరం గ్రామంలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ఘనంగా సత్కరించారు. వారికి స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులను అభినందించిన బంగారు చిట్టి, భవిష్యత్తులో కూడా ఇలాంటి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గనగళ్ళ మధు, దూడ నూకరాజు,గనగళ్ళ శ్రీను, అర్జీల్లి రాజు, మైలపల్లి శ్రీను,కొమర తాతాజీ, గరికిన గోవిందు, చేపల దాసు తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే ఉజ్వల భవిష్యత్

వలాస , ఏప్రిల్ 16 (మనసులో మాట) : విద్యార్థులు ఇష్టపడి కష్టపడి క్రమశిక్షణ తో విద్యను అభ్యసిస్తే ఉజ్వల భవిష్యత్ సాధ్యమని కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ భావన దూర్యోధన అన్నారు. హరిపురం పట్టణంలో గల ప్రముఖ విద్యా సంస్థ విజేత ఉన్నత పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ ప్రాథమిక విద్యతోనే ఉన్నత విద్యకు సాధ్యపడుతుందని అన్నారు. కంప్యూటర్ విజ్ఞానం పోటీ పరీక్షలకు దోహదపడుతుందని అన్నారు.విజేత పాఠశాల డైరెక్టర్ సార మాధవరావు మాట్లాడుతూ ప్రాథమిక స్థాయిలోనే క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలని, విద్యార్థులు మరింత ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు.పాఠశాలలో కంప్యూటర్ విద్యతో పాటు నిష్ణత్తులైన ఉపాధ్యాయులతో విద్య బోధనలు అందిస్తున్నమన్నారు.విద్యార్థులు పోటీ పరీక్షలలో పరీక్షలు రాసేందుకు స్టడీ మెటీరియల్ ముందస్తు భోదించడం జరుగుతుందాన్నారు. వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా సాంస్కృతిక కార్య క్రమంలో విద్యార్థులు ఉల్లాసంగా ఉత్సాహంగా తిలకించి పులకిం చారు. ఈ కార్యక్రమంలో బాలిగాం పిఎసిఎస్ చైర్మన్ లబ్బ రుద్రయ్య, మాజీ ఎం పిటి సి బైరిశెట్టి గున్నయ్య, కనుగల తెజేశ్వర రావు, దామోదర్ మాస్టర్, విద్యావేత్త నగరంపల్లి సోమేశ్వరరావు, విజ్ఞాన పాఠశాల డైరెక్టర్ ఆది నారాయణ, విద్యా ర్థులు విద్యార్థుల తల్లిదండ్రులు తది తరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి

- ప్రముఖ సంఘ సేవకులు, పారిశ్రామికవేత్త, బిజెపి నాయకులు ముత్యాల వెంకటేశ్వరరావు
- 'సమరసత మారథాన్ 3కే రన్' పోస్టర్ ఆవిష్కరణ ఎం.వి.ఆర్

అనకావల్లి రూరల్ , ఏప్రిల్ 16 (మనసులో మాట) : అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని, ప్రతి ఒక్కరు పాటించాలని ప్రముఖ పారిశ్రామికవేత్త, బిజెపి నాయకులు ముత్యాలు వెంకటేశ్వరరావు (ఎం.వి.ఆర్) పిలుపునిచ్చారు. గురువారం అనకాపల్లి జిల్లా బీజేపీ అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు నేతృత్వంలో జిల్లా పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు.భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని, ఏప్రిల్ 19వ తేదీ ఆదివారం ఉదయం 6 గంటలకు విశాఖపట్నం ఆర్కే బీచ్‌లో "సమరసత మారథాన్ 3కే రన్" నిర్వహిస్తున్నట్లు అనకాపల్లి జిల్లా బీజేపీ అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు ప్రకటించారు.ఈ మేరకు గురు వారం పట్టణంలోనే చదువుల వారి వీధిలో గల బీజేపీ జిల్లా కార్యాలయంలో, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు గొటివాడ సామ్రాట్ కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమానికి సంబంధించిన ముఖ్య నాయకులు ముత్యాల వెంకటేశ్వరరావు(ఎంవిఆర్) ల చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ,అంబేద్కర్ ఆశయాలను స్మరిస్తూ, సమాజంలో సమరసతను చాటిచెప్పడంలో భాగంగా ఈ మారథాన్‌ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సామాజిక ఐక్యతను పెంపొందించేలా ఈ 3కే రన్ నర్వాకులను ఆయన అభినం దించారు. జిల్లాలో ఇటువంటి అవగాహన కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని వెంకటేశ్వరరావు అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మారిశెట్టి భాస్కరరావు, అప్పికొండ అప్పారావు, నర్సింగరావుతో పాటు ఎం వి ఆర్ యువసేన సభ్యులు, ఎం వి ఆర్ ట్రస్టు అనకాపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ గైపూరి రాజు, ఏపూరి వాసు, సత్తి మణికంఠ, కోరుకొండ వాసు, గాలి శ్రీను, కడిమి వెంకట్,పలువురు పార్టీ కార్యకర్తలు,నాయకులు పాల్గొన్నారు.

జనగణన సర్వే శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలి

చీడికాడ , ఏప్రిల్ 16 (మనసులో మాట) : జనగణన సర్వే శిక్షణ తరగతులను అధికారులు సద్వినియోగం చేసుకోవాలని మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి కోరారు చీడికాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జనగణన శిక్షణ తరగతులను ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి గురువారం ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా వచ్చేనెల మే ఒకటో తేది నుండి 31వ తేదీ వరకు జనగణన సర్వే కార్యక్రమం జరుగుతుందన్నారు ఈ

సర్వేను సచివాలయం సిబ్బంది అధికారులు ఇంటింటికి వెళ్లి చేయాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ కిషోర్ లింకన్ రిసోర్స్ పర్సన్ లు ప్రసాదు శ్రీనివాస్ కూటమి నాయకులు పాల్గొన్నారు

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మహాసభ జయప్రదం చేయాలి

ఎస్. రాయవరం , ఏప్రిల్ 16 (మనసు లో మాట) : అనకాపల్లి జిల్లా 14 వ ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ పి. ధర్మవరం, చిన్నగుమ్మాలూరు, దార్లపూడి గ్రామాల్లో గురువారం ఉ పాధికూలీలతో సమావేశం నిర్వహించారు. దేవరాఫల్లి మండలంలో ఈ మహాసభలను నిర్వహించనున్నట్లు ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లాకార్యదర్శి ఎం సత్యనారాయణ తెలిపారు.

ఈ నందర్భంగా ఉ పాధికూలీలను పనులు ప్రాంతంలో కలిసి సమావేశంకు హాజరకావాలని కోరారు. ఈ సందర్భంగా సత్య నారాయణ మాట్లాడుతూ ఫోటో పద్దతి తోవృద్ధులు ఇబ్బంది పడ్తున్నారని, 11వారాలు వేతనం బకాయిలు ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేసారు. పనిప్రాంతంలో కూలీలుకు టెంట్లు, మంచినీరు ఏర్పాటు చేయాలన్నారు.

ఫార్మాసిటీ లోని వివిధ పరిశ్రమలను పరిశీలించిన ఏపీ ఎన్విరాన్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పోలంరెడ్డి దినేష్ రెడ్డి

వరవాడ , ఏప్రిల్ 16 (మనసులో మాట) : అనకాపల్లి జిల్లా పరవాడ మండలం జవహర్లాల్ నెహ్రూ ఫార్మాసిటీలోని వివిధ పరిశ్రమలను గురువారం ఆంధ్రప్రదేశ్ ఎన్విరాన్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పోలంరెడ్డి దినేష్ రెడ్డి పరిశీలించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు మేరకు పర్యావరణ శాఖ మంత్రి ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆలోచన మేరకు విశాఖపట్నం పరిసర ప్రాంతాల్లో ఉన్న పారిశ్రామిక ప్రాంతాల్లో వ్యర్థాలను సక్రమంగా నిర్వీర్యం చేస్తున్నారా లేదా అని పరిశీలించడం కోసం మూడు రోజుల పర్యటన లో భాగంగా తొలి రోజున పరవాడ ప్రాం తంలో ఉన్న విశాఖ ఫార్మా సిటీ,మరియు అచ్యుత పురంలో ఉన్న జలవ్యర్థాల శుద్ధి కర్మాగారం బ్రాం డిక్స్ ఇండియా కంపెనీ లను సందర్శించి అన్ని విష యాలు పరిశీలించారు.ముఖ్యంగా విశాఖ ఫార్మా సిటీలో ఉన్న 93 కంపెనీల నుంచి వస్తున్న వ్యర్థాలను ఎలా ట్రీట్మెంట్ చేస్తున్నారా, నక్రమంగా నిర్వీర్యం చేస్తున్నారా లేదా అని పరిశీలించి చూశారు. కొన్ని జాగ్రత్తలు మరియు లోపాలను కూడా చెప్పి వెంటనే సరిదిద్దుకోవాలని యాజమాన్యాలకి తెలియ చేశారు. ఏపీఈఎంసిఎల్ ద్వారా ప్రత్యేక సాఫ్ట్వేర్ ద్వారా యాప్ క్రియేట్ చేసి పరిశ్రమల ద్వారా వస్తున్న వ్యర్థాల మానిఫెస్ట్ ఎంత వస్తుంది అనేది ఈ యాప్ లో ఎప్పటికప్పుడు తెలియచేసి ఆన్ లైన్ లో తెలియచేసే విధానం సక్రమంగా ఉందా లేదా పరిశీలించారు. అలానే వ్యర్థాలను నిర్వీర్యం చేయడం కోసం పోతున్న వాహనాలను ట్రాకింగ్ చేయడం కోసం ఏర్పాటు చేసిన జీపీఆర్ఎస్ పరికరాలు నక్రమంగా పనిచేస్తున్నాయా లేదా పరిశీలించి సూచనలు చేశారు.సముద్రంలో కలిపే వ్యర్థాలను ఎలా ట్రీట్మెంట్ చేసి హాని లేకుండా వ్యర్థాలను సముద్రంలో కలిపే

లా చేస్తున్నారా అని పరిశీలించారు.ముఖ్యమంత్రి ఆలోచన మెరకు రాబోయే రోజుల్లో ఈ ట్రాకింగ్ మరియు వ్యర్థాల నిర్వీర్యం చేసే విధానంలో మరింత సమర్థ వంతమైన వ్యవస్థను తీసుకు రావడం కోసం ప్రత్యేక మైన టెక్నికల్ వ్యవస్థను ఏర్పాటు చేయడం కోసం సరికొత్త యాప్ తయారు చేస్తున్నాం దాని ద్వారా మరింతగా వ్యర్థాలను ఉపయోగంలోకి తీసుకు రావడం అలానే పర్యావరణ పరిరక్షణ చేయడం కోసం ప్రభుత్వం చేస్తుందని తెలిపారు.రాబోయే రోజుల్లో బయో వ్యర్థాలు,హాస్పిటల్ వ్యర్థాలు, ఎలెక్ట్రానిక్ వ్యర్థాలను కూడా ఎలా నిర్వహించాలి అనే ప్రతిపాదనలు తీసుకుని పనిచేస్తున్నాం అని తెలిపారు. ఆంధ్రప్రదేశ పర్యావరణ పరిరక్షణ లో ముందుండేలా ప్రణాళికలు రూపొందించి పని చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశాఖ ఫార్మసిటీ ప్రతినిధులు మాధవ్, రాఘవరెడ్డి, ఎన్విరాన్మెంట్ కార్పొరేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.
1&2 రెండు ఫోటోలు వాడగలరు

న్యాయవాది కృష్ణమోహన్ కు ఓబీసీ మోర్చా నాయకులు అభినందనలు

వలాస , ఏప్రిల్ 16 (మననులో మాట) : భారతీయ జనతాపార్టీ శ్రీకాకుళం ఓబీసీ మోర్చా నాయకులు వలాస నియోజకవర్గం BLA -1 నియమితులైన ప్రముఖ న్యాయ వాది ఎర్రగుంట్ల కృష్ణమోహన్ కు మందస బిజెపి పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ అభ్యున్నతకు అహర్నిశలు శ్రమించి ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి చేరేటట్లు కృషి చేస్తానని అన్నారు. కూటమి పాలనలో పల్లెల్లు సర్వంగా సుందరంగా తీర్చిదిద్దేందుకు అన్ని విధాలా కృషి చేస్తుంది అని అన్నారు .మండలంలో ఓబీసీ మోర్చా నూతన కమిటీ గురించి ఆయన తో చర్చించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు లక్కోజు ధర్మారావు, ఓబీసీ మోర్చా మాజీ జోనల్ ఇంచార్జి రౌతు చిరంజీవి, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ మందస మండ ల ఇంచార్జ్ పేరాడ యోగి, జిల్లా కార్యదర్శి నందిగాం మండల ఇంచార్జ్ బూర్జిపేట హరికృష్ణ, జిల్లా ఐటీ కోకన్వీనర్ వలాస మండల ఇంచార్జ్ వమరవెల్లి శ్రీనివాసరావు, మం డల పార్టీ అధ్యక్షులు తెలుకల సురేష్, మండల ఉపాధ్యక్షులు పిట్ట జానకిరావు, బదకల చంద్రయ్య,మజ్జి ప్రవీణ్ బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కొండకర్లలో సెల్ఫీ పాయింట్ ప్రారంభం

పర్యాటక అభివృద్ధికి ఏషియన్ పెయింట్స్ తోడ్పాటు : ఎమ్మెల్యే విజయ్ కుమార్

అచ్యుతాపురం , ఏప్రిల్ 16 (మననులో మాట) : అనకాపల్లి జిల్లా యలమంచిలి నియోజకవర్గం అచ్యుతాపురం మండలం కొండకర్ల ఆవలో పర్యాటక అభివృద్ధి కార్యక్రమాల భాగంగా గురువారం ఏర్పాటు చేసిన సెల్ఫీ పాయింట్, "ఐ లవ్ కొండకర్ల" నిర్మాణాలను ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంస్థ నియోజకవర్గ వ్యాప్తంగా చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు అభినందనీయమని అన్నారు. సామాజిక బాధ్యతతో పర్యాటక ప్రదేశాల అభివృద్ధికి సహకరించడం మంచి పరిణామమని పేర్కొన్నారు. కొండకర్లను ఇప్పటికే జిల్లా స్థాయి ఉత్సవాలకు వేదికగా నిలిపినట్లు గుర్తుచేస్తూ, ఇక్కడ మరిన్ని సదుపాయాలు కల్పించి ప్రముఖ పర్యాటక కేంద్రంగా

తీర్చిదిద్దుతామని తెలిపారు. అలాగే తంతడి, రాంబిల్లి, సీతపాలెం ప్రాంతాలను కూడా పర్యాట కంగా అభివృద్ధి చేసే దిశగా చర్యలు తీసుకుం టామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఏషియన్ పెయింట్స్ ప్రతినిధులు, కూటమి నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

విజయవాడ రీజినల్ ఆర్టీసీ చైర్మన్ ను మర్యాదపూర్వకంగా కలిసిన నర్సీపట్నం జనసేన ఇంచార్జ్ రాజాన సూర్యచంద్ర

నర్సీపట్నం , ఏప్రిల్ 16 (మననులో మాట) : విజయవాడ రీజినల్ ఆర్టీసీ చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న ఏలూరు నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ రెడ్డి అప్పలనాయుడును నర్సీపట్నం నియోజకవర్గ జనసేన ఇన్ చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర గురువారం మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ భేటీ స్నేహపూర్వక వాతావరణంలో జరిగింది. ఈ సందర్భంగా ఇద్దరు నాయకులు పరస్పర క్షేమ సమాచారం తెలుసుకుంటూ, రాజకీయ పరిస్థితులు, ప్రజా సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. ముఖ్యంగా నియోజకవర్గాల్లో ప్రజలకు చేరువగా ఉండి వారి సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించేందుకు అవసరమైన చర్యలపై అభిప్రాయాలను పంచుకున్నారు. రెడ్డి అప్పలనాయుడు ఆర్టీసీ సేవల మెరుగుదల, ప్రయాణికులకు అందుతున్న సౌకర్యాలు, సంస్థ అభివృద్ధి దిశలో జరుగుతున్న మార్పులపై కూడా సంక్షిప్తంగా సూర్యచంద్ర మాట్లాడారు.

పిఎం సూర్య ఘర్ పథకంపై అవగాహన సదస్సు

పరవాడ , ఏప్రిల్ 16 (మననులో మాట) : అనకాపల్లి జిల్లా పర వాడ మండలం గొర్లి వాని పాలెంలో ఏపీ ఈపీడీసీఎల్ ఆధ్వర్యం లో గురువారం పి ఎం సూర్య ఘర్' పథ కంపై అవగాహన సద స్సు నిర్వహించారు. ఏపీ ఈపీడీసీఎల్ ఈపి బోనంగి సెక్షన్ ఏఈ పైలా శ్రీనివాస్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో సోలార్ రూఫ్ టాప్ ద్వారా పొందే ఆర్థిక మరియు పర్యావరణ ప్రయోజ నాలను ప్రజలకు వివరించారు. ఈ పథకం కేవలం విద్యుత్ ఆదా చేయడమే కాకుండా, సామాన్యుడిని విద్యుత్ ఉ త్పత్తిదారుడిగా మార్చే దిశగా అడుగులు వేస్తోందన్నారు. 1 కిలోవాట్‌కు రూ. 30 వేలు, 2 కిలోవాట్లకు రూ. 60 వేలు, 3 కిలోవాట్లకు పైబడితే గరిష్టంగా రూ. 78 వేల వరకు సబ్సిడీ లభిస్తుందన్నారు .దీనివల్ల మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భారం తగ్గి, దీర్ఘకాలికంగా ఉచిత విద్యుత్ పొందే అవకాశం కలుగుతుందని,ఇంటిపైనే ప్యానెల్స్ ఏర్పాటు చేసుకోవడం ద్వారా గ్రిడ్‌పై ఆధారపడటం తగ్గి, విద్యుత్ బిల్లుల భారం నుంచి శాశ్వత విముక్తి లభిస్తుందన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఇటువంటి అవగాహన సదస్సులు నిర్వహించడం వల్ల ప్రజల్లో ఉన్న అపోహలు తొలగి, పునరుత్పాదక ఇంధనం వైపు మొగ్గు చూపే అవకాశం ఉందని,ఆసక్తి గల వారు పరవాడ ఏపీఈపీడీసీ ఎల్ కార్యాలయాన్ని సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో లైన్మెన్ అప్పలనాయుడు,మాజీ సర్పంచ్ గొర్లి ఎరుకనాయుడు,సిబ్బంది నాని,జె శ్రీను,లోకేష్, పి శ్రీను, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

గ్రామస్థాయి నుండి దేశ స్థాయికి ఎదిగే స్థాయికి మహిళా రిజర్వేషన్ ప్రక్రియ తోడ్పడుతుంది నిషిత రాజు

ఎలమంచిలి టౌన్ , ఏప్రిల్ 16 (మననులో మాట) : కేంద్రంలో మోడీ ప్రధానిగా మహిళలను గౌరవిస్తూ 33 నర శాతం రిజర్వేషన్ కల్పించడంతో గ్రామీణ స్థాయి నుండి జాతీయ స్థాయి వరకు మహిళ ఎదిగే అవకాశం కల్పించడంతో ప్రధాని మోడీకి మహిళలంతా ప్రత్యేక అభిన ందనలు తెలియజే యాలని రాష్ట్ర అధ్యక్షురాలు నిసితా రాజు మహిళలకు పిలుపు నిచ్చారు. బుధవారం ఎలమ ంచిలి పట్టణంలో ఏర్పాటు చేసిన నారి శక్తి వందన అభినయం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నిషిత రాజు మాట్లాడుతూ మహిళా రిజర్వేషన్ అనేది ప్రతి మహిళకు గౌరవం సమాన హక్కు నాయకత్ అవకాశాలు కల్పించే సారుత్రాత్మక అడుగు అని గ్రామస్థాయి నుంచి దేశ స్థాయి వరకు మహిళలు పాత్ర మరింత బలపడేలా ఈ చట్టం

ద్వారా మార్గం సుగమం చేస్తుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న జాతీయ కౌన్సిల్ మెంబర్ పిల్లా రమాకుమారి మాట్లాడుతూ బిజెపి పార్టీమహిళా పక్ష పార్టీ అని, మహిళా శక్తిని మరింత పెంచే విధంగా మంచి రిజర్వేషన్ కూడా ప్రధాని నరేంద్ర మోడీ ప్రకటించడం ఆనందం కలిగించింది అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీజేపీ మహిళ కార్యదర్శి ఉమ్మిడి సుజాత, రోహిణి, రాష్ట్ర మహిళా మోర్చా ఉపాధ్యక్షులు లలిత, ఉత్తర జోన్ ఇంచార్జి సంతోషి కుమారి, యువ మోర్చా టీం, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

వ్యక్తి పొదుపు అలవాటు- భవిష్యత్తుకు ఆర్థిక భద్రత

డీసీసీబీ చైర్మన్ కిమిడి నాగార్జున

విజయనగరం , (మననులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 16 : ప్రజలకు అన్ని రకాల బ్యాంకింగ్ సేవలను డీసీసీబీ అందిస్తోందని విజయనగరం జిల్లా డీసీసీబీ చైర్మన్ కిమిడి నాగార్జున తెలిపారు .విజయనగరం పట్టణానికి చెందిన ఎం. లక్ష్మి నారాయణ, చైర్మన్ నాగార్జున సమక్షంలో గురువారం విజయనగరం డీసీసీబీ బ్రాంచ్‌లో ఫిక్స్ డిపాజిట్ రూపంలో రూ. 5,10,000/- జమ చేశారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ, డీసీసీబీ ప్రజల విశ్వాసాన్ని సంపాదిస్తూ ఆర్థికంగా బలంగా ఎదుగుతోందన్నారు. ఖాతాదారులకు భద్రతతో కూడిన సేవలు, ఆకర్షణీయమైన వడ్డీ రేట్లు అందిస్తున్నామని తెలిపారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రతి కుటుంబం పొదుపు అలవాటు పెంపొందిం చుకొని భవిష్యత్తు కోసం ఆర్థిక భద్రతను సాధించాలని సూచించారు. డిపాజిట్లు పెరగడం ద్వారా బ్యాంకు మరింత బలోపే తం అవుతుందని, తద్వారా ప్రజలకు ఇంకా మెరుగైన సేవలు అందించే అవ కాశం ఉంటుందని చెప్పారు. లక్ష్మి నారాయణ మాట్లాడుతూ, డీసీసీబీపై నమ్మకంతోనే ఈ ఫిక్స్ డిపాజిట్ చేసినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ పొదుపు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ ఏ.వి.ఎన్. రాజు, సుజాత, తేజ పాల్గొన్నారు.

స్వయం సహాయక సంఘాలకు వార్షిక అప్పులపై శిక్షణ

మాకుంపేట , ఏప్రిల్ 16 (మనసులో మాట) : మండలంలోని స్వయం సహాయక సంఘాల (ఎస్ ఎస్ జి) కు 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వార్షిక అప్పులు, జీవనోపాధి ప్రణాళికల తయారీపై మండల స్థాయి శిక్షణ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. స్థానిక వెలుగు కార్యాలయంలో ఎపిఎం అప్పయ్యమ్మ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమ ం జరిగింది. ఈ శిక్షణలో విఓఏలు, సిఆర్పీలు పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా ఐకేపీ పీడీ మురళి, శ్రీనిధి మేనేజర్ అయ్యప్ప హాజరై మాట్లాడారు. సంఘాల అభివృద్ధికి సరైన ప్రణాళికలు రూపొందించుకోవడం, అవసరానికి అనుగుణంగా అప్పులు పొందడం, వాటిని సమర్థంగా వినియోగించడం ఎంతో కీలకమని తెలిపారు. మహిళా సంఘాల ఆర్థిక స్వావలంబనకు ఈ శిక్షణలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. సంఘాల సభ్యులు తమ జీవనోపాధి అవకాశాలను గుర్తించి, స్థిరమైన ఆదాయం పొందేలా ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పలువురు వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

తల్లి, బిడ్డల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి : ఇంచార్జ్ సీడీపీఓ సత్యవతి

కొయ్యూరు , ఏప్రిల్ 16 (మనసులో మాట) : 8వ పోషణ పక్వాడ కార్యక్రమాన్ని గురువారం ఐసీడీఎస్ ప్రాజెక్ట్ కొయ్యూరు ఇంచార్జ్ సీడీపీఓ సత్యవతి ఆధ్వర్యంలో శరభన్నపాలెం, నడింపాలెం సెక్టార్ల పరిధిలోని పి.మాకవరం పంచాయతీ కార్యాలయం, నడింపాలెం సచివాలయంలో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సీడీపీఓ సత్యవతి మాట్లాడుతూ,ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి తల్లి, బిడ్డలకు సరైన పోషకాహారం అందించడం అత్యంత కీలకమని పేర్కొన్నారు. ప్రధానంగా బిడ్డ పుట్టిన మొదటి 1000 రోజులు వారి మెదడు అభివృద్ధికి కీలకమని, ఈ సమయంలో పౌష్టికాహారం పట్ల రాజీ పడకూడదని సూచించారు.చిన్న పిల్లలు టీవీలు, మొబైల్ ఫోన్లకు బానిసలు కాకుండా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులపైనే ఉందని, వారిని ఆటపాటల వైపు మళ్లించాలని కోరారు.అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు ఆటపాటలతో కూడిన విద్యను అందించడం ద్వారా వారిలో ఉత్సుకత పెరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలు, బాలింతలతో పాటు బీపీసీ సోమశేఖర్, ఐసీడీఎస్ సూపర్వైజర్లు రామలక్ష్మి, బాలమణి అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

సీబీఎస్ఈ 10వ తరగతి ఫలితాల్లో దావిన్సీ స్కూల్ అద్భుత ప్రతిభ

మునగపాక , ఏప్రిల్ 16 (మననులో మాట) : మండల ం లోని తిమ్మరాజుపేట లోగల దా విన్సి ఇంటర్నేషనల్ స్కూల్ 2025--26 విద్యా సంవత్సరానికి సంబంధించిన సీబీఎస్ఈ 10వ తరగతి బోర్డు పరీక్షలలో అద్భుత ఫలితాలను సాధించింది. మొత్తం 52 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరై, 100% ఉత్తీర్ణత (52/52) సాధించారు. పాఠశాల ప్రథముడు: ఎం. సందీప్ 477/500 (95.4%,ద్వితీయ స్థానం: టి. రిత్విక్ రెడ్డి ఉ డి. అయన్జిత్ 464/500 (92.8%) తృతీయ స్థానం: ఎస్. నిఖిల్ 462/500 (92.4% పాఠశాల సగటు400/500 (ది80%) ఫలితాల సమగ్ర విశ్లేషణ డిస్టింక్షన్ (ా375/500)40/52 ఫస్ట్ క్లాస్ (ా300/500)51/5ఉత్తీర్ణత శాతం100% (52/52) ఈ ఫలితాలు విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వానికి నిదర్శనం. మ్యానేజింగ్ డైరెక్టర్ సుందరయ్య, డైరెక్టర్ రామనాజీ, ప్రిన్సిపాల్ మీనా మిశ్రా విద్యార్థులను అభినందించి, ఉపాధ్యాయుల కృషిని ప్రశంసించారు. ఈ ఫలితాలు క్రమశిక్షణ, కాన్సెప్ట్ స్పష్టత మరియు మంచి విద్యా వాతావరణానికి ప్రతిబింబం అని వర్ణించారు.

అల్లూరి జిల్లా జోన్-2 నుండి తొలగించి పాడేరు డివిజన్‌ను జోన్-1లో చేర్చాలి

- రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే క్యాబినెట్‌లో తీర్మానం చేసి కేంద్రానికి నివేదించాలిలిఆదివాసీ గిరిజన సంఘం

అరకులోయ , ఏప్రిల్ 16 (మనసులో మాట) : అల్లూరి సీతా రామరాజు జిల్లాను జోన్-1 లోనే కొనసాగించేలా త్వరలో జరగబోయే ఆంధ్ర రాష్ట్ర కేబినెట్ సమావేశంలో తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్ డిమాండ్ చేశారు.ఇటివల కేంద్ర ప్రభుత్వం జోనల్ వ్యవస్థ గెజిట్ జారీచేసిందనిఅల్లూరిసీతారామరాజు జిల్లా ఏర్పాటు తరువాత జోన్-1లో ఉన్న పాడేరు డివిజన్‌ను జోన్-2లోకి మార్చడం అత్యంత తప్పిదమైన నిర్ణయమని జిల్లా విభజనకు ముందు నుండి జోన్-1లో ఉన్న పాడేరు డివిజన్‌ను తరువాత జోన్-2లో చేర్చి కేంద్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయడం ఆదివాసీ ప్రజల హక్కులకు భంగం కలిగించ దానికేనని ఇప్పటికే చాలా సార్లు రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లినా, కేంద్రం ఆదివాసీ ప్రాంతాల 5వ షెడ్యూల్ భూములను విభజించడం ద్వారా ప్రజా హక్కులు, చట్టాలను రక్షించే కీలకమైన సాంవిధానిక నిబంధనలను ఉల్లంఘించిందని ఇది కేంద్ర ప్రభుత్వానికి తగిన చర్య కాదని బాలదేవ్ అన్నారు.ఐదవ షెడ్యూల్ నుంచి ఆరవ షెడ్యూల్‌లోకి ఆదివాసి ప్రాంతాలను మార్చాలని ఇప్పటికే ఆదివాసీ ఉద్యమ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయన్నారు. వాటిని పట్టించుకోని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అడ్డగోలుగా జోనల్ వ్యవస్థ పేరుతో ఆదివాసీ ప్రాంతాల్లో ఇతర ప్రాంతాల వారికి స్థానికత పేరుతో 95శాతం ఉద్యోగం కల్పించడం రాజ్యాంగ విరుద్ధమని ఐదవ షెడ్యూల్ స్ఫూర్తి దెబ్బతీస్తుందని ఇప్పటికే 1/70 చట్టాలు నిర్వీర్యం అవుతున్నా యన్నారు. టూరి జం పేరుతో బడా కార్పొరేట్కుంపెనీ లంతా ఏజెన్సీపై దృష్టిపెట్టిఅడ్డగోలుగా ప్రభుత్వ భూములను ప్రజలు భూములను కొల్లగొడుతున్నారని మరో పక్క ఉపాధి ఉద్యోగ అవకాశాలు స్థానిక ఆదివాసులు కోల్పోతున్నారని ఆదివాసీ ప్రాంతాల హక్కులు చట్టాలు పరిరక్షణ కోసం పాడేరు అల్లూరు జిల్లాను జోన్-1 కొనసాగించవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కూటమి ప్రభుత్వం 100 శాతం ఉద్యోగ ఉపాధ్యాయ రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పిన హామీ కూడా నేటి నెరవేర్చకపోవడం ఆదివాసీ ప్రజల్లో నిరాశ, నిస్పృహకు దారితీస్తుందని ప్రభుత్వాలు ఉన్న చట్టలు రక్షించలేక అమలు చేయలేక వాటిని బలహీనంచరిచే కుట్రలకు పూనుకోవడంకేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు తగదన్నారు. అల్లూరి సీతా రామరాజు జిల్లాను జోన్-1లోనే ఉంచి, జోన్-2 నుండి తొలగించాలని వచ్చే క్యాబినెట్ సమావేశంలోనే పాడేరు జిల్లాను జోన్-1లో ఉంచేలా తీర్మానం చేసి, కేంద్ర ప్రభుత్వానికి వెంటనేనమర్పించాలని ఆదివాసీ ప్రాంతాల్లో 5వ షెడ్యూల్లక్కులను కాపాడటానికి రాష్ట్ర ముఖ్యమంత్రి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి వ్యక్తిగత బాధ్యత తీసుకోవాలని ఈ అంశాలు ఆదివాసీ ప్రజల భూహక్కులు, సామాజిక-ఆర్థిక అభివృద్ధి మరియు సంవిధానిక రక్షణకు సంబంధించినదని రాష్ట్ర ప్రభుత్వం తక్షణం స్పందించి సానుకూల చర్యలుతీసుకోవాలని ఆదివాసీ గిరిజన సంఘం ఆయన డిమాండ్ చేశారు.

పల్లా శ్రీనివాస్ కు ఘన స్వాగతం పలికిన తెలుగు యువ నాయకులు గణపతి మరియు చదరం తులసీరామ్

గాజువాక , ఏప్రిల్ 16 (మనసులో మాట) : రాష్ట్ర అధ్యక్షులు గాజువాక శాసనసభ్యులు అలా శ్రీనివాసరావు రెండోసారి రాష్ట్ర అధ్యక్షత పదవి దక్కించుకొని నేడు గాజువాక పార్టీ ఆఫీస్ కి రావడం జరిగింది, ఆయనకి ఎయిర్పోర్ట్ నుండి ఘన స్వాగతం పలుకుతూ కుంచుమాంబ గుడిలో దర్శనం చేసుకుని అనంతరం పార్టీ ఆఫీసులో అభిమానుల మధ్య అభివాదం చేశారు. పార్టీ శ్రేణులు లో ఉత్సాహం నెలకొంది. ఈ కార్యక్రమంలో గాజువాక తెలుగు యువత అధ్యక్షులు గణపతి మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు చదరం తులసీరామ్ ఆయనకి పూలమాలతో సత్కరించారు.

పల్లా శ్రీనివాసరావుని రెండోసారి రాష్ట్ర టిడిపి అధ్యక్షులుగా నియమించినందుకు టీఎన్టీయూసీ నాయకులు ఘన సత్కారం

గాజువాక , ఏప్రిల్ 16 (మనసులో మాట) : గాజువాక నియోజకవర్గం టిడిపి కార్యాలయంలో పల్లా శ్రీనివాసరావుని రాష్ట్ర మినిమం వేజ్ అడ్వస్ బోర్డ్ డైరెక్టర్ రాష్ట్ర టిఎన్టి యుసి ఉపాధ్యక్షులు విల్లా రామ్మోహన్ కుమార్ ఆధ్వర్యంలో దుస్సాలువ కప్పి గజమాల వేసి జాతీయ టిడిపి అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు జాతీయ టిడిపి వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ మధ్యలో పల్లా శ్రీనివాసరావు నీ ఉంచి అతి అపురూపమైన షీల్డ్ ను అందజేయడం జరిగినది. పల్లా శ్రీనివాసరావుకి రాష్ట్ర టిడిపి అధ్యక్షులు కాకుండా మంత్రి పదవి కూడా ఇవ్వాలని కోరారు. గత వైఎస్సార్సీపి పాలనలో కార్మిక వర్గాన్ని విస్మరించి మేడే ఉత్సవాలను నిర్వహించలేదు పల్లా శ్రీనివాసరావు సమన్వయంతో ఈ ఏడాది మేడే ఉత్సవాలు నిర్వహిస్తున్నందుకు అభినందనలు తెలియజేశారు. పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ గాజువాక నియోజకవర్గం నన్ను రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీతో గెలిపించినందుకు పార్టీ అధిష్టానం నాకు ఈ గుర్తింపు ఇవ్వడం పట్ల నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం అన్నారు. విశాఖ పార్లమెంటరీ టిఎన్టియుసి అధికార ప్రతినిధి బలిరెడ్డి సత్యనారాయణ సభ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి ఆర్గనైజింగ్ సెక్రటరీ బొత్స విజయ్ కుమార్ రాష్ట్ర దళిత సేన అధ్యక్షుడు పాల్తేటి పెంటారావు, టిఎన్టియుసి నాయకులు కరణం సత్యారావు, అరుగుల మణికుమార్, డొక్కా రమేష్, సీరంశెట్టి బాబ్జి, మాడిసి వెంకట్రావు పాల్గొన్నారు.

తిష్ఠవేసుకుని కూర్చున్నారు

తిలో పాపం..తలో పిడికెడులా..అవి'నీతి' వాక్యాలా ?

విజయనగరం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 16 ::విజయనగరం నగర పాలక సంస్థ కార్యాలయంలో ఒకేచోట సంవత్సరాల తరబడి పనిచేస్తున్న దిగువస్థాయి ఉద్యోగులు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను కదిపేందుకు ఏ కమిషనర్ కూడా సాహసించలేదు. ఫలితంగా పాలనాపరంగా అనేక సమస్యలు, ఇబ్బందులు వెంటాడుతున్నాయి. ప్రస్తుత కమిషనర్ బి బాలస్వామి ఇప్పటికైనా అంతర్గత (ఇంటర్నల్) బదిలీలు చేపట్టి ప్రక్షాళన చేయకపోతే వారిలో మార్పు వచ్చే పరిస్థితి కనిపించడం లేదు. ప్రభుత్వాలు మారినా, పాలకులు మారినా వీరి జోలికి వెళ్లడం లేదు. మితిమీరిన రాజకీయ జోక్యం వల్ల వీరిని మార్చేందుకు ఏ కమిషనర్ సాహసించలేదు. ఈ కారణంగానే నగర పాలక సంస్థ కార్యాలయం పనితీరు పూర్తిగా గాడి తప్పింది. సంవత్సరాల తరబడి పాతుకుపోయిన కొంతమంది దిగువ స్థాయి ఉద్యోగులు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు నాయకుల అండదండలతో పెచ్చుమీరిపోతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. "ఇక్కడ బలహీనమైన ఉద్యోగి బలమైన అధికారిపై పెత్తనం చెలాయిస్తున్నారని, అధికారులంటే గౌరవం లేదని" రాష్ట్రంలో ఎక్కడా లేని విచిత్రమైన పరిస్థితులు ఇక్కడ ఉన్నాయని ఇక్కడ నుంచి బదిలీపై వెళ్లిన అధికారులు తరచూ చెబుతుంటారు.దీన్ని బట్టి ఇక్కడ ఉద్యోగుల పరిస్థితి ఏవిధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. అయిదేళ్ల వైసీపీ పాలనలో ఒక్క ఔట్ సోర్సింగ్ ఉద్యోగిని కూడా కదపలేక పోయారు.ప్రస్తుతం కమిషనర్ బాలస్వామి పాలనాపరంగా ముందుకు సాగాలనే ఆలోచనలతో ఉండటంతో మొత్తం కార్యాలయాన్ని ప్రక్షాళన చేయాలని కొంతమంది సీనియర్ ఉద్యోగులు కోరుతున్నారు. హెల్త్, టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్, ఆడిట్, రెవెన్యూ, పెన్షన్ విభాగాలతో పాటు అన్ని విభాగాల్లో కూడా సంవత్సరాల తరబడి పాతుకుపోయిన వారిని కదిపి, చేర్పులు, మార్పులు చేస్తేనే పాలనాపరంగా మంచి ఫలితాలను సాధించవచ్చని పలువురు ఉద్యోగులు అభిప్రాయపడుతున్నారు.

పాత జోరు..రోత తీరు:

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్యాలయంలో ప్రక్షాళన చర్యలు చేపడతారని అధికారులు ఉద్యోగులు ఊహించారు. నగర పాలక సంస్థలో వైసీపీ పాలకవర్గం ప్రాతినిధ్యం వహిస్తుందనే నెపంతో ఎమ్మెల్యే అదితి గజపతిరాజు తోపాటు జిల్లా మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌కార్యాలయం వైపు కన్నెత్తి చూడలేదు. దీంతో వైఎస్ పాలకుల కు ఆడిందే ఆటగా సాగింది.అయితే పాలకవర్గం పదవీకాలం గడువు ముగిసిన నెల రోజులు గడుస్తున్నా ఎమ్మెల్యే, మంత్రి కనీసం పట్టించుకోవడం లేదని సాక్షాత్తూ కూటమి నేతలే చెబుతున్నారు. దీంతో కొంతమంది ఉద్యోగుల్లో ఏమాత్రం మార్పు కనిపించడం లేదు. మరికొంతమంది ఉద్యోగులు పాతవాసనలు వదలడం లేదు.ఈ పరిస్థితులు, పరిణామాలను దృష్టిలో పెట్టుకొని పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేయాల్సిన బాధ్యత కమిషనర్ బాలస్వామి ఉందని పలువురు అంటున్నారు.

మహిళల రక్షణకు అన్నివేళలా

అందుబాటులో ఉంటాం : కొత్తకోట సిఐ కోటేశ్వరరావు

రావికమతం , ఏప్రిల్ 16 (మనసులో మాట) : మహిళల రక్షణకు అన్నివేళలా అందుబాటులో ఉంటామని కొత్తకోట సర్కిల్ ఇన్స్పెక్టర్ కోటేశ్వరరావు భరోసా ఇచ్చారు. మండలంలో మేడివాడ జీడిపిక్కల ఫ్యాక్టరీలో గురువారం మహిళల చట్టాలు, మహిళ రక్షణకు పోలీస్ శాఖ తీసుకుంటున్న చర్యలపై అవగాహన కలిగించారు. పనిచేసే ప్రదేశాలు, బస్సులు నిర్మానుష్య ప్రాంతాలలో మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించడం, అవమానకరంగా మాట్లాడటం, శరీరంపై తాగడం వేధింపుల్లో భాగమన్నారు

జనగణనతోనే అభివృద్ధి ప్రణాళికల రూపకల్పన : ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి

శృంగవరపుకోట , ఏప్రిల్ 16 (మనసులో మాట) : దేశాభివృద్ధిలోను, సంక్షేమ పథకాల రూపకల్పనలోను జనగణన ప్రక్రియ అత్యంత కీలకమని శృంగవరపుకోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి అన్నారు. గురువారం ఎల్.కోట మండల కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో ఆమె 'జనగణన' కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక తహశీల్దార్ (ఎమ్మార్వో) మరియు వీఆర్ఓ సమక్షంలో ఆమె తన వివరాలను ఆన్‌లైన్ ద్వారా 'సెల్ఫ్ ఎన్రోల్మెంట్' (స్వయం నమోదు) చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతి పౌరుడి వివరాలు ప్రభుత్వ రికార్డుల్లో ఉండటం వల్ల భవిష్యత్తులో పథకాల అమలు మరింత పారదర్శకంగా మారుతుందన్నారు. ఈ నెల 30వ తేదీ వరకు

ఈ ప్రక్రియ కొనసాగుతుందని, నియోజకవర్గ ప్రజలందరూ బాధ్యతగా తమ వివరాలను నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలోతహసీల్దార్ టీ రమేష్, ఎంపీడీవో, ఎల్ కోట మండల పార్టీ అధ్యక్షుడు కరెడ్ల ఈశ్వరరావు, ఖాసాపేట మాజీ సర్పంచ్ కోళ్ల భూపాల్ నాయుడు, వేపాడ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కోట్యాడ రమణమూర్తి, తూర్పాటి రామారావు, పిన్నింటి రమేష్ నాయుడు, ముచ్చర్ల అప్పలరాజు, అల్లాడ ఎర్ని బాబు, బొబ్బిలి రమణ కూటమి నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గా కొణతాల రత్నకుమారి నియామకం

రాష్ట్ర గవర కార్పొరేషన్ ఛైర్మెన్ మళ్ళ సురేంద్ర తదితరులు హర్షం

అనకాపల్లి ప్రతినిధి , ఏప్రిల్ 16 (మనసులో మాట) : తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గా అనకాపల్లి కి చెందిన సీనియర్ తెలుగు మహిళా నాయకురాలు కొణతాల రత్నకుమారి నియమితులయ్యారు. రత్నకుమారి నియామకం పట్ల సర్వత్రా హర్షాతిరేఖాలు వ్యక్తమవుతున్నాయి. అలాగే గురువారం అమె స్వగృహం లో రత్నకుమారి కి శాలువా కప్పి, స్వీట్స్ పంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ళ సురేంద్ర శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే పట్టణంలోని 82 వ వార్డు టీడీపీ ఇంచార్జి పోలవరపు త్రినాథ్ తదితరులు శాలువా లతో సత్కరించి ,స్వీట్స్ పంచి అభినందనలు తెలియ జేశారు.ఈ సందర్భంగా మళ్ల సురేంద్ర మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గా నియమితులు కావడం శుభ పరిణామ మన్నారు. తెలుగుదేశం పార్టీ లో మహిళలకు మంచి గుర్తింపు ఉంటుందన్నారు. భవిష్యత్ లో మరిన్ని ఉన్నత పదవులు పొంది, పార్టీ కోసం కృషి చేయాలని తెలియ జేశారు.ఈ కార్యక్రమం లో ఎండకుర్తి అప్పలరాజు, పీలా లోకేష్, గణపతి, భానుచందర్, నండ్యాల గణేష్, మణికంఠ, మల్ల మోహన్ తదితరులు పాల్గొన్నారు.

రాచపల్లి సమీపంలో ఏలేరు కాలువకు భారీ గండి..నీరు వృథా, రైతుల్లో ఆందోళన

మాకవరపాలెం, ఏప్రిల్ 16 (మనసులో మాట) : మాకవరపాలెం మండలం రాచపల్లి జంక్షన్ సమీపంలో ఉన్న ఏలేరు కాలువకు భారీ గండి పడింది. ఈ గండి కారణంగా కాలువలో ప్రవహిస్తున్న నీరు నియంత్రణ తప్పి పక్కనే ఉన్న కొండ గడ్డ వైపు పెద్దఎత్తున వృథాగా పారిపోతోంది. స్థానిక రైతులు తెలిపిన వివరాల ప్రకారం, ఇప్పటికే నీటి వృథా పెరగడంతో సాగునీటి సరఫరాపై ప్రభావం పడే పరిస్థితి ఏర్పడింది. దీంతో దిగువ ప్రాంతాల్లో పంటలు సాగు చేస్తున్న రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గండి మరింత విస్తరించే ప్రమాదం కూడా ఉందని వారు హెచ్చరిస్తున్నారు. ఈ ఘటనపై ఇరిగేషన్ శాఖ అధికారులు తక్షణమే స్పందించి గండి పూడ్చే చర్యలు చేపట్టాలని రైతులు, గ్రామస్తులు కోరుతున్నారు. లేదంటే నీటి వృథా మరింత పెరిగి, వ్యవసాయానికి తీవ్రమైన నష్టం కలగవచ్చని వారు పేర్కొన్నారు. ప్రస్తుతం పరిస్థితిని అధికారులు పరిశీలించి అత్యవసర మరమ్మతులు చేపట్టాల్సిన అవసరం ఉందని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు. వెంటనే ఏలేరు కాలువ అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని వారు కోరుతున్నారు.

స్వయం ఉపాధిదారులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

అనకాపల్లి జిల్లా పరిశ్రమల కార్పొరేషన్ జిఎం ప్రసాద్..ప్లయాస్ బ్రిక్స్ పరిశ్రమలు సందర్శన

అనకాపల్లి రూరల్ , ఏప్రిల్ 16 (మనసులో మాట) : జిల్లాలో ఉన్న చిన్న తరహా పరిశ్రమలు, స్వయం ఉపాధి హామీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సౌకర్యాలను వినియోగించుకోవాలని అనకాపల్లి జిల్లా పరిశ్రమల కార్పొరేషన్ జిఎం ప్రసాద్ పిలుపునిచ్చారు. గురువారం ఆయన ప్రయాస్ బ్రిక్ ఇండస్ట్రీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శివ నాయుడు, పోలమరశెట్టి సూర్య వెంకట దివాకర్ యూనియన్ నాయకులతో కలిసి అచ్యుతాపురంలో పలు కంపెనీలను సందర్శించారు. ఆయన అచ్యుతాపురంలో సందర్శించి సభ్యులతో మాట్లాడారు. రానున్న రోజుల్లో ఫ్లాష్ బ్రిక్ డిమాండ్ క్వాలిటీ, ఎగుమతులు గురించి వివరించితూ యూనిట్లు అన్నీ కలిపి క్లస్టర్ గా ఏర్పడి బ్రిక్ తయారీ విధానంలో కొత్త పద్ధతులను వినియోగించుకోవాలన్నారు. నూతన రకమైనటువంటి మిషనరీస్ అలాగే వాడే మెటీరియల్ గురించి వివరిస్తూ ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాన్ని వినియోగించుకొని మరింత అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు. ఎవరికైనా ఎటువంటి సమస్యలు ఉన్న సంప్రదించాలన్నారు. ఎటువంటి సహాయ, సహకారాలు కావాలన్నా అధికారులను సంప్రదించాలన్నారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు

శివనాయుడు, సూర్య వెంకట దివాకర్ మాట్లాడుతూ జిల్లా అధికారి ప్రసాద్ అందిస్తున్న ప్రోత్సాహాలను వినియోగించుకుంటామని, అధికారులు చెప్పినట్టు క్వాలిటీ ఆధునికత అందుపుచ్చుకుంటామన్నారు. అధికారులకు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి ప్లస్ బ్రిక్స్ ఓనర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శివాపనాయుడు గారు సెక్రెటరీ సూర్య దివాకర్, మురళి, నాయుడు, కొండబాబు, రాజు, సభ్యులు పాల్గొన్నారు.